
సాక్షి 24|7
సూర్యాపేట
బుధవారం 30-8-2017

గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రాల్లో జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో మాతా శిశు సంరక్షణ ఆస్పత్రులను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో సూర్యాపేటకు కూడా మాతా శిశు సంరక్షణ హాస్పిటల్ మంజూరు చేసింది.



- 50 పడకల సామర్థ్యంతో నిర్మాణం
- రూ.7 కోట్లతో పనులు
- స్థలం అన్వేషణలో అధికారులు
- 25 మంది వైద్య సిబ్బంది నియామకం
- గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు 24 గంటల వైద్య సేవలు

ఆరోగ్య మస్తు..!

సూర్యాపేటలో మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి

సాక్షి, సూర్యాపేట

ఇక తల్లీబిడ్డలు, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. జిల్లా కేంద్రంలో త్వరలో మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి ఏర్పాటు కానుంది. దీనిని రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. 50 పడకల సామర్థ్యంతో నిర్మించనున్న ఈ ఆస్పత్రిలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాతా శిశు సంరక్షణ హాస్పిటల్ మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల సంరక్షణకు అవసరమైన వైద్య సేవలు అందజేస్తారు.

ఆస్పత్రిలో ఇలా..

పేటలోని ఏరియా ఆస్పత్రికి జిల్లా నలుమూలల నుంచి ప్రతినెలా 6వేల మంది గర్భిణులు వైద్య పరీక్షల కోసం - మిగతా 2లో ▶



సూర్యాపేటలో కూడా ఇలాంటి ఆస్పత్రి ఏర్పాటు కానుంది


అర్వపల్లి: మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే

పాడి పరిశ్రమ అభివృద్ధికి
ప్రోత్సాహం

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- అర్వపల్లిలో పాడి పశువుల బీమా పథకం ప్రారంభం

రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు కల్పిస్తోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించి పాడి పశువుల బీమా పథకాన్ని మంగళవారం అర్వపల్లిలో ఆయన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పాడిపశువులకు బీమా చేయించుకోవాలని పేర్కొన్నారు.

- అర్వపల్లి(తుంగతుర్తి) - వివరాలు 10లో

మద్యం దుకాణాల పెంపు!



- ఉమ్మడి జిల్లాలో కొత్తగా 12 షాపులకు ప్రతిపాదనలు
- ప్రస్తుతం 264 దుకాణాలతో కలిపి మొత్తం 276
- నల్లగొండలో ఒకటి, సూర్యాపేట జిల్లాలో 11 కొత్త దుకాణాలు
- 16 రెట్ల అమ్మకాలు దాటిన దుకాణాలపై దృష్టి
- జాతీయ, రాష్ట్ర రహదారులపైన దుకాణాల స్థల మార్పిడి
- కొత్త మద్యం పాలసీపై కసరత్తు చేస్తున్న ఎక్సైజ్ శాఖ

-2లో

పోరు బాట

- సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వేతన జీవుల డిమాండ్
- ఉమ్మడి జిల్లాలో 15,700 ఉద్యోగులు, ఉపాధ్యాయులు
- సీపీఎస్ పరిధిలోకి 6,485 మంది

-2లో

- 8.9లో ▶

నిలిచిన సేవలు

- సమ్మెబాటలో మండల సమాఖ్య సిబ్బంది
- 15రోజులుగా స్తంభించిన కార్యకలాపాలు



బాధిత మహిళలు, బాలికలకు సాంత్వన చేకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం వన్‌స్టాప్ సెంటర్‌ను ప్రారంభించింది. వివిధ రకాల సమస్యలతో వేధింపులకు గురవుతున్న మహిళలు, బాలికల సంక్షేమాన్ని పరిరక్షించేందుకు ఈ సెంటర్ వేదికగా నిలవనుంది. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంగానే ఈ సెం టర్ మంజూరు చేసింది. - నల్లగొండ

బాధిత మహిళలకు ..
వన్‌స్టాప్ సెంటర్

- ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు
- గృహహింస, లైంగిక వేధింపులు,ఈవ్ టీజింగ్, కుటుంబ సమస్యలకు ఒకేచోట పరిష్కారం
- సత్వర సాయం అందించేందుకు‘181’ టోల్ ఫ్రీ సౌకర్యం
- శాశ్వత భవన నిర్మాణానికి రూ.36 లక్షలు మంజూరు

- వివరాలు 8.9లో ▶

పోరుబాట

సాక్షి, యాదాద్రి : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోరుబాట పట్టారు. ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే ఈవిధానాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆధ్వర్యంలో నిరసనలు జరుగుతున్నాయి. తాజాగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. బుధవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించనున్నారు. టీఎన్‌జీవో, అనుబంధ సంఘాలు ఆందోళనలో భాగస్వాములు అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 15700 ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉండగా, సీపీఎస్ పరిధిలోకి 6,485 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు వస్తున్నారు. దీంతో వీరంతా ఆందోళన బాట పట్టారు వీరికి వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి.

సీపీఎస్ పరిధిలోకి 6 వేల మందికి పైగా..

కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం సీపీఎస్‌పై 2000 సెప్టెంబర్ 1న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 653, 654, 655 నంబర్ జీఓలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగాల్లో చేరిన ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తించదు. వీరందరూ కొత్తగా రూపొందించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం పరిధిలోకి వస్తారు అయితే ఈ విధానంలో తమకు ఏ మాత్రం రక్షణ లేదని కనీస సదుపాయాలు లేవని, ఎవరైనా ఉద్యోగి మరణించినా సదరు కుటుంబానికి పెన్షన్ కూడా వచ్చే పరిస్థితి లేదని ఉద్యోగులు వ్యతిరేకించారు. 2004 సెప్టెంబర్ తర్వాత జరిగిన నియామకాల్లో ఎక్కువ పోలీస్, టీచర్ పోస్టులే ఉన్నాయి. అటెండర్ నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు అందరూ సీపీఎస్ పరిధిలోని ఉద్యోగులే అయ్యారు. రానురాను కొత్తగా వచ్చే ఉద్యోగుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. దీంతో వారంత సీపీఎస్ పరిధిలోకి వస్తున్నారు.

సీపీఎస్ రద్దు వరకు ఉద్యమం



సీపీఎస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి. ఉద్యోగుల మెడపై కత్తిలా వేలాడుతున్న ఈవిధానం ఎట్టి పరిస్థితిలో అంగీకరించం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల డిమాండ్‌కు అనుగుణంగా వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి. లేకుంటే పెద్ద ఎత్తున టీఎన్‌జీఓల తరపున ఉద్యమిస్తాం. రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా గ్రాట్యుటీ ఇవ్వాలి. సీపీఎస్ రద్దు అయ్యే వరకు ఉద్యోగుల తరపున పోరాడుతాం.

- మందడి ఉపేందర్‌రెడ్డి, టీఎన్‌జీఓ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు

రాజ్యాధికారమే లక్ష్యం

సూర్యాపేటరూరల్:

రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలందరూ ఏకం కావాలని తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం.అంజియాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం జనగా క్రాస్ రోడ్డు సమీపంలో గల ఐఎంఏ పంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీసీ సంఘాల జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉన్నతవర్గాలకు చెందిన కులాలు గత కొన్నేళ్లుగా బీసీలను రాజకీయంగా అణగదొక్కుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 52 శాతం బీసీ జనాభా ఉన్నప్పటికి రాజకీయంగా సముచితస్థానం లేకపోవడం బాధాకరమన్నారు. 2019 ఎన్నికల్లో 50 మంది ఎమ్మెల్యేలు బీసీలు ఉండేలా పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం కోఆర్డినేటర్ యరసాని కృష్ణ, విద్యార్థి సంఘ కోఆర్డినేటర్ దొంతగాని పవన్, ప్రధానకార్యదర్శి కాలంచలం శ్రీను, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఉపేందర్, సూర్యాపేట జిల్లా యువజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు గునగంటి సైదులు, రాగం రాజశేఖర్‌యాదవ్, దక్షిణ తెలంగాణ ఇన్‌చార్జ్ రమణానాయక్, మండల అధ్యక్షుడు డేగ శ్రీను, అమరగాని కృష్ణ, రాము, నాగరాజు, వెంకన్న, గోపి, సతీష్, కమలాకర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంజియాదవ్

ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జనమైత్రి పోలీస్ అధికారి

నూతనకల్ : ఆకతాయిల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని జనమైత్రి పోలీస్ అధికారి వైకుంఠాచారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్లసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ ఆవశ్యకతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో స్థిరపడడానికి సత్ప్రవర్తన ప్రధానం అని, దీనికి పునాది పాఠశాలలే అని తెలిపారు. ఎవరైనా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే వారి సమాచారాన్ని 100కు ఫోన్ ద్వారా తెలిపితే ఆకతాయిల ఆగడాలను రూపుమాపి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టపల్లి గంగమ్మగంగయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జూళ్లూరి సతీష్, ప్రధానోపాధ్యాయులు శేషగాని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు వర్థెల్లి కృష్ణ, దుర్గాప్రసాద్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దేవయ్య, వెంకన్న పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారి సంతకం ఫోర్జరీ

తాళ్లగడ్డ(సూర్యాపేట) : జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేశారు. ఈ విషయమై డీఎంహెచ్‌ఓ తండు మురళీమోహన్ మంగళవారం రాత్రి సూర్యాపేట పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు.. సోమవారం ఉదయం వాంకుడోతు జ్యోతి అనే మహిళ జిల్లా ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి చేరుకుంది. అక్కడికి చేరుకున్న మహిళా తనకు ఉద్యోగం వచ్చిందని ఆర్డర్ కాపీ కూడా అందుకున్నానని కంప్యూటర్ ఆపరేటర్ శరత్‌ను కలవాలని కార్యాలయంలో ఉన్న ఉద్యోగులను అడిగింది. అయితే కంప్యూటర్ ఆపరేటర్ శరత్ సెలవులో ఉన్నారని చెప్పడంతో ఆమె వద్ద ఉన్న ఆర్డర్ కాపీని కార్యాలయంలో ఇచ్చి వెళ్లింది. అయితే సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌కు హాజరై కార్యాలయానికి వచ్చిన డీఎంహెచ్‌ఓకు ఈ విషయాన్ని సూపరిండెంట్ విజయ వివరించింది. కంప్యూటర్ ఆపరేటర్ శరత్‌ను అడిగేందుకు డీఎంహెచ్‌ఓ ప్రయత్నించగా కంప్యూటర్ ఆపరేటర్ ఫోన్ స్విచ్‌ఆఫ్ ఉంది. దీంతో చేసేదేమీలేక పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా జిల్లా రెవెన్యూ అధికారి సంతకం కూడా ఫోర్జరీ చేసి ఉంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్‌ఐ జానకిరాములు తెలిపారు. డీఎంహెచ్‌ఓ వెంట సూపరింటెండెంట్ విజయ, సీసీ తల్వారి శ్రీనివాస్‌లు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

- గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మందుల సామేల్

నూతనకల్(తుంగతుర్తి) : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ సూచించారు. నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో మంగళవారం సాయంత్రం వినాయక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తిభావం వల్ల సోదర భావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగాల పద్మరాములు, పసుల రవి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల పెంపు!

నల్లగొండ :

కొత్త మద్యం పాలసీ విధానంపై ఎక్సైజ్‌శాఖ కసరత్తు చేస్తోంది. ఇప్పుడున్న దుకాణాల లైసెన్స్ గడువు సెప్టెంబర్ 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త మద్యం పాలసీ నోటిఫికేషన్ సెప్టెంబర్ మొదటి లేదా రెండో వారంలో వెలువడనుంది. జిల్లాల విభజన తర్వాత కొత్తగా రూపొందించే పాలసీలో పలు రకాల మార్పులు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో 59 మండలాలు, 264 దుకాణాలు ఉండగా...కొత్త జిల్లాలు ఏర్పడ్డ తర్వాత మండలాల సంఖ్య 70కి పెరిగింది. జిల్లాలో మద్యం విక్రయాలు ఏటికేడు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. జిల్లా జనాభా కూడా పెరుగుతోంది. ఈ అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుంటున్న ఎక్సైజ్‌శాఖ మద్యం దుకాణాలు పెంపునకు కసరత్తు చేస్తోంది. ప్రాథమిక సమాచారం మేరకు ఉమ్మడి జిల్లాలో కొత్తగా 12 దుకాణాలకు ప్రతిపాదనలు పంపారు. దీంట్లో నల్లగొండ జిల్లాలో ఒకటి, సూర్యాపేట జిల్లాలో 11. యాదాద్రి జిల్లాలో కొత్త ప్రతిపాదనలు ఏమీ లేవు. దుకాణాల పెంపునకు ఎక్సైజ్ శాఖ ప్రధానంగా మద్యం అమ్మకాలనే ప్రామాణికంగా తీసుకుంటోంది. ప్రభుత్వం నిర్ధారించిన విధంగా ఏడు రెట్ల మద్యం సేల్స్‌కు మించి ప్రివిలైజ్డ్ టాక్స్ పరిధిలోకి వచ్చిన, 16 రెట్లు పైబడి మద్యం సేల్స్ జరిగిన దుకాణాల వివరాలు సేకరిస్తున్నారు. 2015–16, 16–17లో 16 రెట్లు సేల్స్ దాటిన దుకాణాల వివరాలు సేకరిస్తున్నారు.

ప్రతిపాదించిన కొత్త దుకాణాలు..

నల్లగొండ జిల్లా: చందంపేట మండలం పోలేపల్లి

సూర్యాపేట జిల్లా : వట్టికమ్మంపహాడ్ (చివ్వెంల), ఆత్మకూరు క్రాస్ రోడ్డు, నాగులపాటి అన్నారం (పెన్‌పహాడ్), మామిళ్లగూడెం (మోతె), పెద్దవీడు (మఠంపల్లి), గడ్డిపల్లి (గరిడేపల్లి), చిలుకూరు, కొత్త మండలాలు అనంతగిరి, నాగారం, చింతలపాలెం (మల్లారెడ్డిగూడెం), పాలకీడు.

హైవేపై దుకాణాల మార్పు...

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ, రాష్ట్ర రహదారులకు ఆనుకుని 500 మీటర్ల లోపు ఉన్న దుకాణాలను తొలగించాలని ఆదేశించింది. ఈ లెక్కన నల్లగొండ జిల్లాలో 82, సూర్యాపేటలో 42, యాదాద్రి జిల్లాలో 32 దుకాణాల స్థల మార్పిడి చేయాల్సి ఉంటుంది. ఈ దుకాణాలను తొలగించాలని సుప్రీంకోర్టు మార్చిలోనే ఆదేశించింది. కానీ వివిధ రకాల మినహాయింపులతో అప్పటి నిర్ణయం అమలుకాకుండా వాయిదా పడింది. కానీ కొత్త మద్యం పాలసీలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు అమలుకానున్నాయి. నార్కట్‌పల్లి, నకిరేకల్, బైపాస్ రోడ్డు కలిగిన ఇతర పట్టణ ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, రూరల్ ఏరియాల మీదుగా వెళ్లే ప్రధాన రహదారులపై ఉన్న దుకాణాలు మాత్రం మార్చాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలా చేయాల్సి వస్తే రెవెన్యూ పరంగా ప్రభుత్వం కొంత నష్టపోవాల్సి వస్తోంది. ఈ విషయంలో మున్సిపాలిటీలు, నగర పంచాయతీలను కూడా మినహాయింపు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. చట్టపరంగా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా కొత్త పాలసీ ఖరారు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

ఆరోగ్య మస్తు..!

▶ మొదటి పేజీ తరువాయి

వస్తుంటారు. వీరిలో 3,500 మంది వరకు ఏరియా ఆస్పత్రిలోనే ప్రసవిస్తారు. గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందించేందుకు పరిమిత సంఖ్యలో వైద్యులు ఉన్నారు. దీంతో కొన్ని సందర్భాల్లో రోగులు, నవజాత శిశువులు ఇబ్బంది పడాల్సివస్తోంది. తాజాగా ప్రభుత్వం మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిని మంజూరు చేసింది. దీంతో మాతా, నవజాత శిశువుల కోసం ప్రత్యేకంగా 50 పడకలతో ఆస్పత్రిని నిర్మించనున్నారు. ఇందులో లేబర్‌రూమ్‌లు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూలు నిర్మిస్తారు. అలాగే సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ మిషన్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తారు. నవజాత శిశువుల కోసం ఇంక్యుబేటర్లు అందుబాటులో ఉంచుతారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య సేవలు అందించేందుకు 25 మంది సిబ్బంది ఉంటారు. వీరిలో ఐదుగురు గైనకాలజిస్టులతోపాటు చిన్నపిల్లల వైద్యులు, 10 మంది ఎన్‌ఎంలు ఇతర వైద్య సిబ్బందిని నియమిస్తారు. ఈ ఆస్పత్రిలో గర్భిణులకు వైద్య సేవలు అందజేయడంతోపాట ప్రసవాలు చేస్తారు. అలాగే నవజాత శిశువులకు అవసరమైన వైద్య సేవలు అందజేస్తారు. ముఖ్యంగా నెలలు నిండకుండా పుట్టే పిల్లలకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే పుట్టుకతో వచ్చే జబ్బులకు చికిత్స చేస్తారు. నవజాత శిశువులకు వచ్చే నిమోనియా, కామెర్లు, గుండె జబ్బులతోపాటు ఇతర జబ్బులకు మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిలో వైద్యం అందజేస్తారు.

స్థలం అన్వేషణలో అధికారులు

సూర్యాపేటలోని ఏరియా ఆస్పత్రిలో నూతన హాస్పిటళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలం అందుబాటులో లేదు. దీంతో పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా నూతన మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని నిర్మించాలని మంత్రి అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. పట్టణంలో అనువైన స్థలాన్ని అన్వేషించే పనిలో నిమగ్నమయ్యారు.

బేరమాడి.. దోచేసి..

విలువైన వస్తువులు విక్రయించే దుకాణాలనే టార్గెట్‌గా చేసుకుంటారు.. ఆటోను తీసుకుని కొనుగోలు చేసేందుకు దుకాణానికి వెళ్తారు.. యజమానిని మాటల్లో పెట్టి వస్తువులను కొనుగోలు చేస్తామని కొందరు బేరమాడతారు.. ఇంకొందరు చాకచక్యంగా విలువైన వస్తువుల కాటన్లను అపహరించి.. ఆటోలో సర్దేస్తారు.. అదీ కుదరకపోతే రాత్రి పూట వచ్చి దర్జాగా చోరీకి పాల్పడి ఉడాయిస్తారు.. ఇదీ.. ఆలేరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసిన అంతర్ జిల్లా దొంగల ముఠా తీరు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ యాదగిరి కేసు వివరాలను వెల్లడించారు.

- చోరీలకు పాల్పడుతున్న నలుగురు అంతర్‌జిల్లా దొంగల అరెస్ట్
- పరారీలో మరో ఇద్దరు..
- రూ.4 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోనూ ముఠా సభ్యులపై కేసులు
- నిందితుల వివరాలు వెల్లడించిన డీసీపీ యాదగిరి



ఆలేరు : సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ యాదగిరి

ఆలేరు : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏబీతండా, సోమారం తండాకు చెందిన మాలోతు రాములు, బానోతు భాస్కర్, గుగులోతు రమేష్, బానోతు సురేష్, మాలోతు శంకర్, హర్యావత్ బాలులు ఓ ముఠాగా ఏర్పడ్డారు. కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆరేళ్లుగా చోరీలకు పాల్పడుతున్నారు.

ఆలేరులో 24న..

దొంగల ముఠా సభ్యులు ఈ నెల 24వ తేదీన ఆలేరుకు వచ్చారు. పట్టణంలో రెక్కి నిర్వహించి శ్రీ లక్ష్మీనర్సింహ్మ ఫర్టిలైజర్స్ గోదాంలో చోరీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఆటోతో సహా గోదాం వద్దకు వెళ్లి ముగ్గురు గుమాస్తా పల్లె శ్రీకాంత్‌ను మాటల్లో పెట్టారు. మరో ముగ్గురు గోదాం షట్టర్‌ను పైకి లేపి 8 పురుగుల మందు కాటన్లను ఆటోలో వేసుకుని ఉడాయించారు.

అక్కడ కూడా..

ఈ ముఠా సభ్యులు కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, మట్వాడ, వరంగల్ జిల్లాలో హన్మకొండ, కాజీపేట్ తదితర పట్టణాల్లో కూడా చోరీలకు పాల్పడ్డారని తెలిపారు. కేసులు నమోదు కావడంతో జైలుకు వెళ్లిన ఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఏసీపీ సాధుమోహన్‌రెడ్డి, యాదగిరిగుట్ట సీఐ అంజనేయులు, ఆలేరు ఎస్సై నర్సింహులు ఉన్నారు. నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులకు డీసీపీ రివార్డు ప్రకటించారు.

28న మరోసారి వచ్చి..

అదే తరహాలో ఈ నెల 28న కూడా ముఠా సభ్యులు గోదాం వద్దకు వచ్చారు. పురుగుల మందు కాటన్లను ఎత్తుకెళ్లిన వారిల్లో ఇద్దరు గుమాస్తా శ్రీకాంత్‌తో మాట్లాడుతుండగా మరో ఇద్దరు పని కానిచ్చేందుకు సిద్ధమయ్యారు. అనుమానించిన గుమాస్తా వెంటనే విషయాన్ని యజమాని, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే అక్కడికి చేరుకున్న ఎస్సై నర్సింహులు నలుగురు దొంగలను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. చోరీకి పాల్పడిన రూ. 4 లక్షల విలువైన పురుగుల మందు కాటన్లు, ఆటోను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ వివరించారు. వీరిలో మాలోతు శంకర్, హర్యావత్ బాలు పరారీలో ఉన్నారని తెలిపారు.

నేరం..శిక్ష

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

మిర్యాలగూడ టౌన్ : చెల్లని చెక్కు కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్షతో పాటు నష్టపరిహారం కింద బాధితుడికి డబ్బులు చెల్లించాలని మంగళవారం స్పెషల్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ తీర్పు చెప్పారు.వివరాలు..మిర్యాలగూడకు చెందిన వీరయ్య 2013 జూన్ 2వ తేదీన సీతారాంపురం కాలనీకి చెందిన ఆర్.యాదమ్మ వద్ద రూ.3లక్షలు అప్పుగా తీసుకుని ప్రామిసరి నోటు రాసిచ్చాడు. తరుచూ బాధితురాలు డబ్బులు అడుగుతుండటంతో 2016లో రూ.3లక్షలకు చెక్కు ఇచ్చాడు. దీంతో ఆ చెక్కును పట్టణంలోని ఓ బ్యాంకులో వేయగా డబ్బులు లేవని వాపస్ వచ్చింది. దీంతో తాను మోసపోయానంటూ న్యాయవాది ద్వారా బాధితురాలు కోర్టును ఆశ్రయించింది. నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది జైలు శిక్షతో పాటు నష్టపరిహారం కింద రూ.మూడు లక్షలు చెల్లించాలని, లేని పక్షంలో మరో మూడు నెలల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

మరో కేసులో...

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్షతో పాటు నష్టపరిహారం కింద డబ్బులను చెల్లించాలని స్పెషల్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ మంగళవారం తీర్పు చెప్పారు.వివరాలు.. మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కె. చంద్రశేఖర్‌రెడ్డి వద్ద 2015 ఏప్రిల్ 25వ తేదీన నకిరేకల్ పట్టణానికి చెందిన రాగినయ్య చేబదులుగా రూ.7లక్షలు తీసుకున్నాడు. దీంతో చంద్రశేఖర్‌రెడ్డి తరుచూ డబ్బులను అడుగుతుండటంతో 2015 జూలైలో రూ.7లక్షలకు చెక్కు ఇచ్చాడు. దీంతో బాధితుడు పట్టణంలోని ఓ బ్యాంకులో చెక్కువేయగా డబ్బులు లేవని వాపస్ వచ్చింది. దీంతో బాధితుడు న్యాయవాది ద్వారా కోర్టును ఆశ్రయించాడు. నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్షతో పాటు నష్టపరిహారం కింద రూ.7లక్షలు చెల్లించాలని, నష్టపరిహారం కింద డబ్బులు చెల్లించకుండా మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

Death

చెట్టుపై నుంచి కిందపడి ఒకరి మృతి

మఠంపల్లి : ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కిందపడిన యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన మండలంలోని దొనబండతండాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన బి.స్వామినాయక్ (21)కు మతిస్థిమితం సరిగా లేదు. స్వామినాయక్ ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. అక్కడే ఓ చెట్టు పైకి ఎక్కి కొమ్మలు నరుకుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు కోరారు.

సర్వయ్య, గోవిందు వర్గాలకు నోటీసులు

- ఫ్యాక్షన్ గొడవలకు చెక్ పెట్టేందుకే..
- నియోజకవర్గం నుంచి ఎందుకు బహిష్కరించ వద్దో 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం

దేవరకొండ : సమస్యాత్మక చందంపేట మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఖాకీలు చర్యలు తీసుకుంటున్నారా..? తరచూ చోటు చేసుకుంటున్న ఫ్యాక్షన్ గొడవలకు చెక్ పెట్టేందుకు సిద్ధమయ్యారా..? గొడవలకు దిగుతున్న వైరి వర్గాలను నియోజకవర్గం నుంచి బహిష్కరించనున్నారా..? అంటే.. ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం వస్తోంది. కంబాలపల్లిలో కొన్ని రోజుల క్రితం జరిగిన దాడికి బాధ్యులను చేస్తూ ఎంపీపీ సలహాదారు, భర్త అయిన ఏడ్పుల గోవిందు యాదవ్‌తో పాటు మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్యపై కేసు నమోదయ్యాయి. దీంతో వారు కొన్ని రోజుల పాటు జైలు శిక్షను అనుభవించారు. వీరితో పాటు గ్రామానికి చెందిన సుమారు 60 మంది కూడా జైలుపాలయ్యారు. అయితే గ్రామంలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఈ క్రమంలో ఇటీవల గోవిందు వర్గంతో పాటు సర్వయ్య వర్గం విడుదల కావడంతో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగనుందని అధికారులు భావించారు. ఈ నేపథ్యంలో రెండు వర్గాలను నియోజకవర్గ బహిష్కరణ చేయాలని భావించిన అధికారులు అందుకు సంబంధించిన నోటీసులు జారీ చేశారు. నోటీసుల్లో మిమ్మల్ని ఎందుకు నియోజకవర్గ బహిష్కరణ చేయవద్దో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని కోరారు. వీరితో పాటు కంబాలపల్లికి చెందిన ముత్యాల వెంకటయ్య, ముత్యాల భిక్షమయ్య, ముత్యాల పరమేశ్, గున్నెబోయిన మల్లేశ్‌కు కూడా నోటీసులు ఇచ్చారు. అయితే వీరి సమాధానానికి సంతృప్తి చెందకపోతే వీరిని నియోజకవర్గం నుంచి బహిష్కరించే అవకాశాలున్నాయి.

శాంతిభద్రతల దృష్ట్యా

శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు గ్రామంలో పికెటింగ్‌ను కొనసాగిస్తున్నారు. అలాగే వినాయక చవితి పండుగ సందర్భంగా ఎస్పీ ప్రకాశ్‌రెడ్డి సొంత ఖర్చులతో గ్రామంలో గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసి ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు వారిలో అవగాహన కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

మాంసం తరలిస్తున్న వాహనం పట్టివేత

కేతేపల్లి: జాతీయ రహదారి మీదుగా 8 క్వింటాళ్ల పశువుల మాంసాన్ని హైదరాబాద్‌కు రవాణా చేస్తున్న వాహనాన్ని మంగళవారం కేతేపల్లి పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం...వచ్చే నెల 2న బక్రీద్ పండుగ ఉన్న నేపథ్యంలో వ్యాపారులు హైదరాబాద్‌కు అక్రమంగా గోవులను తరలించే వాహనాలను పట్టుకునేందుకు 65 నంబరు జాతీయ రహదారిపై కేతేపల్లి మండలం కొర్లపహాడ్ శివారులో గల టోల్‌ప్లాజా వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఇది పసిగట్టిన వ్యాపారులు గోవులను కొనుగోలు చేసిన చోటనే మాంసంగా మార్చి వాహనాల్లో హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్ వైపు వెళ్తున్న మినీలారీ ట్రాలీ నుంచి ఎర్రగా రక్తం మరకలతో కూడిన నీళ్లు కారుతుండటంతో అనుమానం వచ్చిన కేతేపల్లి ఎస్ఐ రజనీకర్ తన సిబ్బందితో కలిసి వాహనాన్ని టోల్‌గేట్ వద్ద ఆపి తనిఖీ చేశారు. వాహనంలో మాంసం తరలిస్తున్నట్లు బైట పడింది. సమాచారం తెలుసుకున్న శాలిగౌరారం సీఐ విశ్వప్రసాద్ టోల్‌ప్లాజా వద్దకు చేరుకున్నారు. మండల పశువైద్యాధికారిణి ప్రత్యూషకు సమాచారం ఇవ్వటంతో అక్కడకు చేరుకుని మాంసం శాంపిళ్లను సేకరించి ఫోరెన్సిక్స్ ల్యాబ్‌కు పంపించారు. అనంతరం వాహన డ్రైవర్‌తో పాటు, మాంసం తరలిస్తున్న నిర్వాహకుల నుంచి రాత పూర్వక హామీ, వాహన ధ్రువపత్రాలను తీసుకుని పంపించారు. ఫోరెన్సిక్ రిపోర్టుల్లో గోవుమాంసం అని నిర్ధారణ అయితే వాహన యజమానితో పాటు వాహనంపై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం

31.6°/23.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు
–3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు
–7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు
–25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు
–10 ఖాళీ ఉన్నాయి

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ
– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం
–200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం
–230 ఖాళీ ఉన్నాయి
బుధవారం ప్రత్యేక సేవ :
సహస్రకలశాభిషేకం



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గ ంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు** : ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



తక్కువ నీరు.. ఎక్కువ సాగు

- బిందు సేద్యంతో రైతులకు మేలు
- మిర్యాలగూడ మండల స్థాయి హెచ్‌ఓ సుందరి సురేష్ సూచనలు



డ్రిప్ ద్వారా సాగుచేసిన టమాట తోట

మిర్యాలగూడ రూరల్ :

వర్షపాతం తక్కువ ఉండి నీటి కొరత ఉన్న ప్రదేశాల్లో బిందు సేద్యం రైతులకు ఎంతో మేలు చేస్తుంది. ఈ పద్ధతిలో తక్కువ నీటితో ఎక్కువ విస్త్రీర్ణంలో సాగు చేయొచ్చు. భూగర్భ జలాలు అడుగంటుతున్న నేటికాలంలో సూక్ష్మ సాగు నీటి విధానంపై మిర్యాలగూడ మండల స్థాయి ఉద్యానవన అధికారి సుందరి సురేష్ వివరించారు. ముఖ్యంగా నల్లగొండ జిల్లా భూముల్లో ఇలాంటి సేద్యం పెరగాల్సి ఉందని పేర్కొన్నారు. సలహాలు, సూచనలు ఆయన మాటల్లోనే..

బిందు సేద్యం

లెటర్ పైపులకు అమర్చిన డ్రిప్‌ల ద్వారా బొట్లుబొట్లుగా నేల ఉపరితలంపై లేదా నేల దిగువన నేరుగా వేరు మండపంలో అతి స్వల్ప పరిమాణంతో (గంటకు 12 లీటర్లు నీరు) అందించే విధానాన్ని బిందు సేద్యం అంటారు. డ్రిప్ పద్ధతిలో నీటి వినియోగ సామర్థ్యం చాలా ఎక్కువ(90–95శాతం).

ప్రయోజనాలు

- వివిధ పంటల్లో 50–60 శాతం నీరు ఆదా అవుతుంది. కనుక 2–4 రెట్లు ఎక్కువ భూమిని సేద్యం చేసుకోవచ్చు.
- మొక్కల వేర్లకు దగ్గరగా హెచ్చుతగ్గులు లేకుండా నీరు అందించొచ్చు. మొక్కలు ఏపుగా పెరిగి త్వరగా నాణ్యమైన దిగుబడి అందిస్తుంది. పైరు మొత్తం ఒకే సారి కోతకు వచ్చే అవకాశం ఉంటుంది.
- అతి తేలికైన ఇసుక, నల్లరేగడి, లోతు తక్కువ, ఎత్తు పల్లాలుగా ఉండే భూములకు ఎంతో అనుకూలం.



- ఉప్పు నీటితో కూడా (8 డెసీ సైమెన్స్ /మీటర్)వరకు పంటలు పండించవచ్చు.
- మొక్క మొదళ్ల వద్దనే తేమ, వరసల మధ్య మట్టి పొడిగా ఉండడంతో పురుగుల మందు సులువుగా పిచికారీ, మొక్కల కత్తిరింపు, పంట కోత సులభతరమవుతాయి.
- భూమి కోతకు గురికాదు. ఎరువులు భూమి లోపలి పొరలోకి చొచ్చుకొని పోయి వృథా కాదు.
- డ్రిప్ పద్ధతిని ఉపయోగించడం వలన వాతావరణ సమతుల్యానికి హాని కలగదు.
- డ్రిప్ పద్ధతిలో వివిధ వాణిజ్య పంటలు, కూరగాయలు, దుంపగడ్డ పంటలు, ఆకు కూరలు, పండ్ల తోటలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ, పూల పంటల్లో ఉపయోగించుకోవచ్చు.

అధికారి సలహా



సుందరి సురేష్, మండల స్థాయి హెచ్‌ఓ , మిర్యాలగూడ

ఫెర్టిగేషన్..


డ్రిప్ పద్ధతిలో ఎరువులను కూడా అందించవచ్చు. ఎరువులను నీటిలో కలిపి ఫెర్టిలైజర్ ట్యాంక్ ద్వారా నేరుగా నీటితో పాటు వేరు వ్యవస్థకు అందించవచ్చు. కలుపు మొక్కలను నివారించవచ్చు.

తుంపర సేద్యం

తుంపర సేద్యంలో నీటిని తుంపర్లుగా వర్షం వలె మొక్కలు లేదా భూమి ఉపరితలంపై విరజిమ్మ వచ్చు. వర్షపు జల్లులుగా భూమిపై పడుతుంది.

ఎన్నో లాభాలు

- నీరు పారించేందుకు కాల్వలు అవసరం లేదు. పంట భూమి నష్టపోకుండా పొలం మొత్తం సాగు చేసుకోవచ్చు.
- 35 శాతం నీరు ఆదా చేసుకోవచ్చు.
- 5–20 శాతం వరకు అధిక దిగుబడి సాధించవచ్చు.
- మొక్కలకు అవసరమైన నీటిని తక్కువ సమయంలో ఎక్కువసార్లు ఇవ్వొచ్చు.
- ఎగుడు దిగుడు నేలల్లో నీటి వసతి కన్నా ఎక్కువ ఎత్తులో ఉన్న భూములను కూగా సాగు చేసుకోవచ్చు.
- నీరు తుంపర్లుగా పడడం వల్ల అధిక ఉష్ణోగ్రత నుంచి పంటలను కాపాడుకోవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	రూ.140	రూ.160

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయ ప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
సూర్యాపేటటౌన్ 9010208756
సూర్యాపేట రూరల్ 9703717761
సూర్యాపేట అర్బన్ 9848469626
భానుపురి 9010934426
తాళ్లగడ్డ 9912859928
పెన్‌పహాడ్ 9553529336
ఆత్మకూర్.ఎస్ 9347698456
దురాజ్‌పల్లి 9951048986
చివ్వెంల 9705346255



నల్ల బ్యాడ్జీలతో నిరసన

చివ్వెంల(సూర్యాపేట) : రెగ్యూలర్ చేయాలంటూ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల సిబ్బంది మంగళవారం నల్లబ్యాడ్జిలతో పాఠశాల ఎదుట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ కాంట్రాక్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు చిలకమ్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ సిబ్బంది రెగ్యూలరైజ్ చేస్తామన్నా హామీని వెంటనే ఆమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాన్ టీచింగ్ సిబ్బంది లక్ష్మి, భద్రమ్మ, సరోజ, స్రవంతి, పారిజా త, రాములమ్మ, బుజ్జి, లీలా, శోభరాణి, పార్వతి, లలిత పాల్గొన్నారు.

నిరసన సమావేశాన్ని విజయవంతం చేయాలి

చివ్వెంల(సూర్యాపేట) : సీపీఎస్ విధానం రద్దును కోరుతూ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సెప్టంబర్ 1న జరిగే ఉపాధ్యాయ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) జిల్లా కార్యదర్శి చెరుకు సింహాద్రి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో పబ్బతి వెంకటేశ్వర్లు, సీహెచ్. వెంకటేశ్వర్లు, కె.వెంకట్‌రెడ్డి, అహ్మద్, వీరయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వస్తే ఆరుబయటికే..!

- ప్రభుత్వ పాఠశాలల్లో కానరాని మరుగుదొడ్లు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : విద్యా సంవత్సరం ప్రారంభమై మూడ్నేళ్లు గడుస్తున్నప్పటికీ పాఠశాలల్లో ఎక్కడి సమస్యలు అక్కడికే పేరుకపోయాయి. కనీసం మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మలవిసర్జన వస్తే ఆరుబయటికే పరిగెత్తాల్సి వస్తుంది. ఇంత జరుగుతున్నా.. పాలకులు గానీ, అధికారులు కానీ పాఠశాలల వైపుగా అడుగులు వేసిన దాఖలాలు కనిపించడం లేదు. కొత్త మరుగుదొడ్ల నిర్మాణం దేవుడెరుగు కనీసం పాత మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెచ్చిన పాపాన పోలేదు.

అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. నియోజకవర్గంలో మొత్తం 184 ప్రాథమిక, 28 ప్రాథమికోన్నత, 57 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కొన్ని పాఠశాలలకు మరుగుదొడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు కాగా, కొన్ని పాఠశాలల్లో నిర్మించినప్పటికీ అవి పూర్తి స్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడటం లేదు. అలాగే మరికొన్ని పాఠశాలల్లో అసలు నిర్మించలేదు. సుమారు 60 పాఠశాలల్లో మాత్రమే మూత్రశాలలు, మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో ఉపయోగంలో ఉన్నాయి. మిగతా పాఠశాలల్లో నిర్వహణ లోపం కారణంగానే రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారిపోతున్నాయి.

నిర్వహణ లోపంతోనే..

నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ నిర్వహణ లోపం నెలకొంది. నీటి సరఫరా లేకపోవడంతో మరుగుదొడ్లు ఉపయోగంలోకి రావడం లేదు. నీటి సరఫరా ఉన్న పలు చోట్ల మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యత చేపట్టడానికి ప్రత్యేకించి వర్కర్లు లేకపోవడంతో వాటికి తాళాలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది.



అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్డి

పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించిన మంత్రి

చివ్వెంల(సూర్యాపేట) :

పేదల అభివృద్ధే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ద్యేయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామ శివారులో నిర్మిస్తున్న డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగా ఇళ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మిస్తానని ఎన్నికల్లో హామి ఇచ్చిన సీఎం మాట నిలబెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో లింక్ రోడ్లను కలుపుతూ బీటీ రోడ్లు వేశామని, అన్నీ గ్రామాల్లో వీధుల్లో సీసీరోడ్లు వేశామని తెలిపారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ సురేంద్రమోహన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నెమ్మాది భిక్షం, కె.దిలీప్, గుగులోతు నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మంత్రి

నిరంతరం సమాజం కోసం పోరాటం

భానుపురి(సూర్యాపేట) : నిరంతరం సోషలిస్టు సమాజం కోసం పోరాడిన వ్యక్తి విసవరం మోహన్‌రెడ్డి అని, తన జీవన ప్రస్థానంలో ఎక్కడా రాజీపడకుండా నిస్వార్థ జీవితాన్ని గడిపి ఎందరికో ఆదర్శప్రాయుడినిగా నిలిచారని టీజేఏసీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. మంగళవారం సిద్ధార్థ హైస్కూల్‌లో మోహన్‌రెడ్డి మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన విసవరం మోహన్‌రెడ్డి సంతాపసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ధర్మార్జున్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన ఆత్మకూర్‌లో పుట్టి పెరిగిన మోహన్‌రెడ్డి ఢిల్లీ విశ్వవిద్యాలయంలో భారత ఆర్థిక వ్యవస్థపై పీహెచ్‌డీ చేశారని గుర్తు చేశారు. కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని, అగ్రకులంలో పుట్టి దళిత స్త్రీని వివాహం చేసుకుని కులరహిత సమాజం కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డేగల జనార్దన్, ప్రజావైద్యులు కె.రంగారెడ్డి, సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, కాకి లక్ష్మారెడ్డి, నర్సింహారావు, వెంకన్న, మండారి ప్రభాకర్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తండు నాగరాజు, రమాశంకర్, వీరబాబు, ఆరుట్ల శంకర్‌తో పాటు మోహన్‌రెడ్డి అభిమానులు, మిత్రులు పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

- నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏజీఎం రతన్‌లాల్

రామన్నపేట (నకిరేకల్) :

చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రతన్‌లాల్, పర్చేజింగ్ మేనేజర్ పాండే తెలిపారు. మంగళవారం మండలంలోని వెల్లంకిలోని క్లస్టర్‌భవనంలో సిరిపురం క్లస్టర్ పరిధిలోని సభ్యులకు యారన్ సబ్సిడీ పథకంపై అవగాహన కల్పించారు. జియో ట్యాంగింగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి నెలకు 30కిలోగ్రాముల నూలు లేదా 4కిలోగ్రాముల సిల్క్‌ను క్లస్టర్ యారన్ డిపోల ద్వారా 10శాతం సబ్సిడీపై ఇస్తున్నట్లు వివరించారు. క్లస్టర్ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ మాట్లాడుతూ జియో ట్యాంగింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి కార్మికునికి సబ్సిడీపై నూలును అందజేయాలని కోరారు. సదస్సులో క్లస్టర్ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు వనం పురుషోత్తం, పద్మశాలీసంఘం అధ్యక్షుడు ఎక్కలదేవి దత్తాద్రి, క్లస్టర్ డైరెక్టర్లు వనం నర్సింహా, ముశం సత్తయ్య, పున్న మల్లేశం, రవ్వ అనసూయ పాల్గొన్నారు.



చేనేత కార్మికులకు అవగాహన కల్పిస్తున్న రతన్‌లాల్

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో

నేటితో రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ

టైలరింగ్ కోర్సులో శిక్షణ

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుంచి టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు.

శిక్షణలో నేర్పించే అంశాలు..

బేసిక్స్‌లో..

మెథడ్స్ ఆఫ్ కటింగ్, మెథడ్స్ ఆఫ్ స్టిచింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, శారీ పెటికోట్స్.

బ్లౌజెస్‌లో..

రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వారో నెక్, హైనెక్, బ్యాక్‌ఓపెన్, కాలర్‌నెక్, ప్యాచ్‌వర్క్, బోట్‌నెక్, ప్రిన్సెస్‌కట్ బ్లౌజెస్.

డ్రెస్సెస్‌లో..

స్మాల్ అంబ్రెల్లా టాప్, ఫిష్ అంబ్రెల్లా టాప్, సెమీ గౌన్, సెమీ అండ్ ఫుల్ పాటియాలా.

శిక్షణ తేదీలు

30.8.17 నుంచి 27.9.17 వరకు.. (25 రోజులు)

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

రిజిస్ట్రేషన్ తేదీలు

24.8.17 నుంచి 29.8.17 వరకు.

సాక్షి మైత్రి మహిళ

ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు..

ఫీజు : 2,000

రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం : అనూ బ్యూటీపార్లర్, రవీంద్రనగర్, వినాయక టెంపుల్ దగ్గర, నల్లగొండ.

వివరాలకు : సెల్ : 7730881499 నంబర్‌ను సంప్రదించగలరు.



'గమ్మతిగమ్మతి' పుస్తకావిష్కరణ

రామన్నపేట (నకిరేకల్) : రామన్నపేటకు చెందిన బాలలకథా రచయిత పెండెం జగదీశ్వర్ రాసిన 'గమ్మతిగమ్మతి' కథలు జానపద హాస్యకథా సంకలనాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. పిల్లలకోసం తెలంగాణ భాషలో బాలసాహిత్యాన్ని సృష్టించాలనే సదాశయంతో జానపద కథలు రాస్తున్న జగదీశ్వర్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో రచయిత పెండెం జగదీశ్వర్, నేషనల్ బుక్‌ట్రస్ట్ ఇండియా తెలుగు సంపాధకుడు డాక్టర్ పత్తిపాటి మోహన్, రిసోర్స్‌సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బండి సాయన్న, గేయ రచయిత అభినయ శ్రీనివాస్, బాలసాహితీవేత్త పైడిమర్రి రామక్రిష్ణ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నందిని సిధారెడ్డి

భిక్షునాయక్‌కు బంజార కీర్తి పురస్కార అవార్డు



భువనగిరి : మండలంలోని కాండ్లకుంటతండాకు చెందిన మెగావత్ పాణ్యానాయక్, శాంతమ్మ కుమారుడు భిక్షునాయక్‌కు బంజార కీర్తి పురస్కారం అవార్డు లభించింది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో జరిగిన బంజార తీజ్ మేళా–2017 కార్యక్రమంలో ఎంపీ సీతారాంనాయక్, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. అనంతరం అవార్డును తల్లిదండ్రులకు, గ్రామానికి అంకితం చేశారు.

పిల్లలకు టీకాలు వేయించాలి



టీకాలు వేసే ప్రక్రియను పరిశీలిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

రామన్నపేట (నకిరేకల్) : 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు మీజిల్స్, రూబెల్లా (తట్టు నివారణ) టీకాలు వేయించేందుకు తల్లితండ్రులు చొరవ చూపాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి (ఈఎం) రాజశేఖర్‌రెడ్డి కోరారు. మంగళవారం మునిపంపుల పీహెచ్‌సీ పరిధిలో మీజిల్, రూబెల్లా టీకాలు వేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. నిర్ధేశిత గడువులోగా పిల్లలందరికీ టీకాలు వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట వైద్యాధికారి ప్రశాంత్, సూపర్‌వైజర్లు ఉన్నారు.

సీబీసీఎస్ సిలబస్‌కు యూనివర్సిటీ ఆమోదం



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్

ఎంజీయు (నల్లగొండ రూరల్) : మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సీబీసీఎస్ సిలబస్‌ను అమలు చేయాలని యూనివర్సిటీ స్టాండింగ్ కమిటీ మంగళవారం తీర్మానించింది. వీసీ అల్తాఫ్ హుస్సేన్ అధ్యక్షతన యూనివర్సిటీ ఐదో స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని హైదరాబాద్‌లోని ఓయూలో నిర్వహించారు. సమావేశంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో సీబీసీఎస్ సిలబస్‌ను అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్, కమిటీ సభ్యులు ప్రొఫెసర్ జి.శంకర్, వి.సత్యనారాయణ, వాసుదేవచారి, ప్రేమ్ చంద్, ద్వారకానాథ్, మధుమతి, శంకరయ్య, నాగేందర్‌రెడ్డి, భానుప్రసాద్, ధర్మానాయక్ ఉన్నారు.

ఆమోదించిన అంశాలు..

- యూనివర్సిటీ పరిధిలో నిర్వహించే వివిధ కోర్సుల్లో సీబీసీఎస్ సిలబస్ అమలు.
- డిగ్రీ, పీజీ కోర్సులకు సంబంధించిన నియమ నిబంధనలు, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశపెట్టిన అదనపు పేపర్ల విధానం.
- ఎన్‌సీఆర్‌ఐ ప్రాజెక్టులను అమలు.
- ఎన్‌సీ మెడికల్ జియాలజీ కోర్సు సీబీసీఎస్ సిలబస్‌ను ఆమోదించారు.

కోర్టు ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ రద్దు

నల్లగొండ లీగల్ : కోర్టు ఉద్యోగుల భర్తీ కోసం నల్లగొండ జిల్లా జడ్జి జారీ చేసిన 3.9.2015 నాటి నోటిఫికేషన్‌ను హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేసినట్లు జిల్లా జడ్జి డి.తిరుమల్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టులో ఖాళీగా ఉన్న 70 ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు, 20 జూనియర్ అసిస్టెంట్, 4 ఫీల్డ్ అసిస్టెంట్, 6 స్టెనోగ్రాఫర్లు, 13 టైపిస్టు, 8 ఎగ్జామీనర్లు, 9 కాపిస్టు, 6 ప్రాసెస్ సర్వీసర్ల పోస్టుల కోసం 2015లో నోటిఫికేషన్ చేశారు. ఈ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. కొన్ని ఉద్యోగాలకు రాతపరీక్ష, కొన్ని పోస్టులకు మౌఖిక పరీక్ష కూడా నిర్వహించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ మొత్తం ఎంపిక ప్రక్రియను రద్దు చేయడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

ఎంప్లాయిమెంట్ కార్డులు రెన్యువల్ చేసుకోవాలి

సమాచారం

నల్లగొండ టూటౌన్ : ఉమ్మడి జిల్లా పరిధిలోని నిరుద్యోగులు ల్యాప్స్ ఎంప్లాయిమెంట్ కార్డులు రెన్యువల్ చేయించుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి అక్బర్ అబీబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2000 నుంచి జులై 2017 వరకు ఉన్న కార్డులను రెన్యువల్ చేస్తామని పేర్కొన్నారు. కార్డు ల్యాప్స్ అయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అకౌంటింగ్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ టూటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీలో కామర్స్ విభాగంలో అకౌంటింగ్ ఎగ్జిక్యూటివ్ కోర్సు (ట్యాలీ) నిర్వహించడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రావుల నాగేందర్‌రెడ్డి, కామర్స్ విభాగం అధిపతి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులో అడ్మిషన్ కోసం రూ.750 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మూడు నెలల వ్యవధి ఉండే ఈ కోర్సులో చేరేందుకు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన, డిగ్రీ చదువుతున్న వారు వచ్చే నెల 6వ తేదీలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సమాజసేవలో 'రోటరీ' ముందంజ

ఘనంగా క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

హుజూర్‌నగర్ :

సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందంజలో ఉందని నిరంతరం అన్ని వర్గాల ప్రజల సేవకు పాటు పడుతూ ముందుకు సాగుతుందని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జె.అబ్రహం అన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్థానిక రోటరీ క్లబ్ ప్రమాణస్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా రోటరీ క్లబ్ సేవలందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు వివిధ గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరా, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామన్నారు. అనంతరం పలువురు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడు కుక్కడపు కోటేశ్వరరావుతో పాటు కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జి ప్రభాకర్‌రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి జూలకంటి సత్యనారాయణ, కోశాధికారి కోతిసంపత్‌రెడ్డి, కుక్కడపు అనిల్, రామ్మోహన్‌రావు, విశ్వకాంత్, విద్యాసాగర్, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ

వర్షాలు కురవాలని..

కోదండ రామస్వామి ఆలయంలో మోకాళ్లపై నడక

మునగాల (కోదాడ) : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు సోలిపురం వాసుదేవరెడ్డి మంగళవారం మండలంలోని నర్సింహాపురం ఆలయంలో మోకాళ్ల యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు సుభిక్షంగా ఉండాలని గతంలో మోకాళ్లపై తిరుపతి, యాదగిరిగుట్ట, శ్రీశైలం తదితర 39కొండలను ఎక్కినట్లు తెలిపారు. ఇటీవల ఏడాదిపాటు మౌన వ్రత దీక్షను కూడా చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డిని ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు వేమూరి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఉపేందర్‌రావు, ఆకుపాముల మాజీ సర్పంచ్ వి.రామరాజు, కేశగాని వెంకటేశ్వర్లు, కుక్కడపు శ్రీను పాల్గొన్నారు


మోకాళ్లపై నడుస్తున్న వాసుదేవరెడ్డి

విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీయాలి

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : తల్లితండ్రుల ఆశయాలు, ఆశలకనుగుణంగా విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ గుంటకండ్ల సునీత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముక్కూకొత్తగూడెం, రామన్నగూడెం, శ్రీవాణి కళాశాల, పాతర్లపహాడ్ పాఠశాలల్లో గుంటకండ్ల సావిత్రమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు సహకరించాలన్నారు. విద్యార్థులు తల్లితండ్రుల ఆశలకనుగుణంగా చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ దాగి ఉంటుందని, ప్రతిభను వెలికితీయాల్సిన బాధ్యత ఆయా సంస్థలపై ఉన్నదని చెప్పారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు సర్పంచ్‌లు, ఎంపీపీ లక్ష్మి, ఎస్‌ఎంసీ వైస్‌చైర్మన్ కృపాకర్‌రెడ్డి, డైరెక్టర్ ప్రసాద్, దామిడి రమేష్‌రెడ్డి, కోడి రవికుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటపహాడ్‌లో విషజ్వరాలు

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : మండల పరిధిలోని కోటపహాడ్‌లో విషజ్వరాలు సోకి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజుల నుంచి గ్రామంలో విషజ్వరాలు వస్తున్నట్టు గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని ఏ వీధికి వెళ్లినా జ్వరపీడితులు కన్పిస్తున్నారు. కాగా వైద్య సిబ్బంది స్థానికంగా చిన్నపాటి క్యాంపులు నిర్వహించినా జ్వరాలు అదుపులోకి రావడంలేదు. దీంతో గ్రామస్తులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి రూ.వేలు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్య శాఖ క్యాంపు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కోదాడఅర్బన్ : గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే హమాలీ కార్మికుల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది హమాలీలు వివిధ రంగాల్లో పని చేస్తున్నారన్నారు. హమాలీల సంక్షేమం కోసం బోర్డునే ఏర్పాటు చేయడంతో పాటు వారికి జీవిత బీమా, పెన్షన్‌లతో పాటు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సూర్యాపేటలో బుధవారం నిర్వహించే అన్ని రంగాల హమాలీ కార్మికుల జిల్లా ప్రథమ మహాసభలో మండలాల నుంచి అధిక సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రాధాకృష్ణ, నాయకులు కె.వెంకటనారాయణ, కేవీ భద్రం, ఎం.ముత్యాలు, బచ్చలకూరి స్వరాజ్యం, వట్టెపు సైదులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఎస్‌ఎల్‌ఎస్ హైస్కూల్ విద్యార్థినికి ప్రథమ ర్యాంక్


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సూర్యాపేట టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో సూర్యాపేట పట్టణం శాంతినగర్‌లోని ఎస్‌ఎల్‌ఎస్ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యభ్యసిస్తున్న బోడ నిఖిత, సుమంత్ జిల్లా ప్రథమ ర్యాంక్ సాధించింది. దీంతో టీటీడీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కల్యాణ మండపంలో ప్రశంస పత్రాలతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. పాఠశాల విద్యార్థిని నిఖితకు ప్రథమ ర్యాంక్ రావడం పట్ల ఎస్‌ఎల్‌ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ చీకూరి సాయికృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎన్‌జీఓస్ జిల్లా కన్వీనర్ జానిమీయా, కోకన్వీనర్ సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల జేఏసీ పక్షాన కలెక్టరేట్‌లో సెప్టెంబర్ 1 చేపట్టనున్న నిరసన కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, ఎస్‌కె.హుస్సేన్, దున్నా శ్యామ్, ఆ కాష్ వర్మ, సైదులు, వెంకన్న, శ్రీనివాస్, మల్లిఖార్జున్‌రావు, సంజీవరెడ్డి, నర్సింహారావు ఉన్నారు.


కలెక్టరేట్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

సూర్యాపేట : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలంటూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని కార్యాలయంలో మాట్లాడారు. సయ్యద్, ప్రభాకర్, రమణారావు, ఆదాం, అరుణభారతి, వేషాచారి, శేఖర్, నర్సయ్య, అంజయ్య, నాగబ్రహ్మాచారి ఉన్నారు.

బీజేపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా అస్లం

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : బీజేపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన ఎండీ.అస్లంను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డిలు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా అస్లం మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యానారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పీహెచ్‌సీని పరిశీలించిన ఐఆర్‌డీఏ అధికారి

చివ్వెంల(సూర్యాపేట) :

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఐఆర్‌డీఏ) న్యూఢిల్లీ ఐఏఎస్ అధికారి డబ్ల్యూఆర్‌వై రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ పరిసరాలను, నూతనంగా ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినాయోగించుకోవాలని, ప్రభుత్వ హాస్పిటల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండల పరిధిలోని బి.చందుపట్లలో అత్యాధునికంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, వైద్యాధికారి శ్రీనివాస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.


పీహెచ్‌సీని పరిశీలిస్తున్న ఢిల్లీ ఐఆర్‌డీఏ అధికారి

మూడంగులాల చేప పిల్లలను పంపిణీ చేయాలి

సూర్యాపేటరూరల్ : మత్స్యకార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం మూడంగులాల చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేయాలని సూర్యాపేట జిల్లా మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకనబోయిన శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పిల్లలమర్రిలో శుభసముద్రం చెరువును మత్స్యకార్మికులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకార్మికుల అభివృద్ధికి చేపపిల్లలు ఉచితంగా అందజేస్తున్నామని, బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్నారే తప్ప నాణ్యమైన చేప పిల్లలు సరఫరా చేయడం లేదని ఆరోపించారు. గత సంవత్సరం ప్రభుత్వం సరఫరా చేసిన చేప పిల్లల్లో ఎదుగుదల ఎక్కువగా లేకపోవడంతో మత్స్యకార్మికులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వెలిబుచ్చారు. కార్యక్రమంలో ఎంకేఎంకేఎస్ జిల్లా అధ్యక్షుడు శీలం శ్రీను, నల్లమేకల భిక్షం, మల్సూర్, మామిడి పుల్లయ్య, వీరయ్య, నాగయ్య, సత్తయ్య, సారగండ్ల అంజయ్య, లచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న ఉచిత శిక్షణ శిబిరంలో చేరేందుకు నిరుద్యోగ యువత దరఖాస్తు గడువును సెప్టెంబర్ మూడు వరకు పొడిగించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సీతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు రెండు పాస్‌ఫోర్టు సైజ్ ఫొటోలు, డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను జతపరిచిన దరఖాస్తును కళాశాలలో కోఆర్డినేటర్ డి.జ్యోత్స్నకు అందజేయాలని పేర్కొన్నారు. అభ్యర్థులు సెప్టెంబర్ 4న మధ్యాహ్నం 2గంటల నుంచి 3.30గంటల వరకు కళాశాలలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని, ఎంపికైన 100 మంది నిరుద్యోగులకు ఆయా విషయ నిపుణులతో 12 పోటీ పరీక్షలకు 11వ తేదీ నుంచి 90 రోజుల పాటు కళాశాలలో శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు సంబంధించి మండల సమాఖ్యల్లో అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కీలకం. మహిళలకు అందించే రుణాలు, వారు చెల్లించేలా చూసేందుకు అకౌంటెంట్, ప్రతి గ్రామంలోని మహిళాసంఘాల రుణాలు, రికవరీలాంటి వివరాలను నమోదు చేయడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిల నుంచి వచ్చే సమాచారాన్ని గ్రామాలకు చేరవేసేలా ప్రతి మండల సమాఖ్యలో ఒక కంప్యూటర్ ఆపరేటర్ పనిచేస్తున్నారు. వీరంతా నిరవధిక సమ్మెకు దిగడంతో ఐకేపీ కార్యాలయాల్లో పనులు స్తంభించి పోయాయి.

స్తంభించిన కార్యకలాపాలు

- సమ్మె బాటలో మండల సమాఖ్య సిబ్బంది
- 15 రోజులుగా స్తంభించిన కార్యకలాపాలు
- ఉమ్మడి జిల్లాలో 127మంది ఉద్యోగుల సమ్మె
- కనీస వేతనం రూ. 18,500, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

నిలిచిన సేవలు

అర్వపల్లి(తుంగతుర్తి) : ఉద్యోగ భద్రత కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) మండల సమాఖ్యల్లో పనిచేస్తున్న సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మెతో కార్యకలాపాలు స్తంభించిపోయాయి. సెర్ప్‌లో పనిచేసే అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు ఈనెల 16నుంచి సమ్మెబాట పట్టారు. మండల సమాఖ్య సిబ్బంది గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని మండల సమాఖ్య కార్యకలాపాల్లో వీరు కీలక భూమిక పోషిస్తున్నారు. మండల సమాఖ్యలోనే పనిచేసే ఏపీఎంలు, సీసీలకు సెర్ప్ ద్వారా వేతనాలు అందుతుండగా కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్లకు మాత్రం మండల సమాఖ్యల నుంచి వేతనాలు ఇస్తున్నారు. మండల సమాఖ్యల ద్వారా వచ్చే లాభాల నుంచి వీరికి వేతనాలు అందించాల్సి ఉంది. చాలా మండలాల్లో వేతనాలు నెలనెలా ఇచ్చే పరిస్థితి లేదు. సెర్ప్ ద్వారా మండల సమాఖ్యల్లో పనిచేస్తున్న ఏపీఎం, సీసీలకు ఒక రకంగా, తమను ఒక రకంగా చూడడం సరికాదని ఉద్యోగులు అంటున్నారు. తమను కూడా సెర్ప్ సిబ్బందిగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. అపరిష్కృతంగా ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని 15 రోజులుగా నిరవధిక సమ్మెకు దిగారు.


సమ్మె చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు(ఫైల్)

ఉమ్మడి జిల్లాలో 177మంది ఉద్యోగులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇందిరా క్రాంతి పథంలో 177మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఒక్కో మండలానికి ముగ్గురు చొప్పున వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 81మంది కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్లు పనిచేస్తున్నారు. అలాగే సూర్యాపేట జిల్లాలో 54మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 42మంది చొప్పున ఉద్యోగులు పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరంతా నిరవధిక సమ్మెలో ఉన్నారు. కాగా వీరు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2008 నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

- సెర్ప్‌లో హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలి.
- కనీస వేతనం రూ. 18,500 ఇవ్వడం, వాటిని ప్రతినెల సెర్ప్ నుంచి అందించాలి.
- ఆరోగ్యభద్రత, ఆరోగ్యబీమా కల్పించడం, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.
- మహిళలకు సెలవుతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి.
- క్యాడర్ ఫిక్స్ చేసి జాబ్‌చార్ట్ ఏర్పాటు చేసి పని ఒత్తిడి తగ్గించాలి.
- స్త్రీనిధిలో ఇన్‌సెంటీవ్‌లు తమకు కూడా ఇవ్వాలి.

హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలి



సెర్ప్‌లో పనిచేసే అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలి. కనీస వేతనం రూ. 18,500 చెల్లించాలి. ఆరోగ్య భద్రత, ఆరోగ్యబీమా కల్పించి హెల్త్‌కార్డులు ఇవ్వాలి.

- ప్రియరంజన్, మహిళా సమాఖ్య అకౌంటెంట్, కంప్యూటర్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు

భారంగా కుటుంబ పోషణ



సెర్ప్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 15రోజులుగా సమ్మె చేస్తున్నాం. చాలీచాలని వేతనంతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం ఇవ్వాలి. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించాలి.

- ఉపేందర్, కంప్యూటర్ ఆపరేటర్, తిరుమలగిరి

ఉద్యమకారుల


వంటావార్పులో పాల్గొన్న ఉద్యమకారులు (ఫైల్)

ఖాకీల తూటాలకు ఎదురి
తిని.. తెలంగాణ మలిదశ
ఉద్యమకారులకు ఆదరణ
రాష్ట్రం ఏర్పడితే సర్కారు
గుర్తింపునిస్తుందని ఆశపడ
మిగిలింది. ఉద్యమకారుల
చెప్పిన సర్కార్ స్వరాష్ట్రం
ఊసే ఎత్తడం లేదు. నాటి
తిరుగుతున్నా పట్టించుకు
నల్లగొండ జిల్లాలో సుమా
ప్రభుత్వ సాయం కోసం ఎ

తెలంగాణ ఉద్యమంలో

- లాఠీదెబ్బలు తిని, జైలుకెళ్లినా చేరదీసేవారే కరువు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో
- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు
- స్వాతంత్ర

సాక్షి, యాదాద్రి :

తెలంగాణ ఉద్యమంలో భువనగిరితో పాటు నల్లగొండ, నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ, దేవరకొండ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. ఈ ఉద్యమంలో ప్రజా సంఘాలు, వివిధ పార్టీలు, సబ్బండ వర్గాలు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు పాల్గొన్నారు. వీరిలో పురుషులతో సమానంగా మహిళలూ ఉన్నారు. ఎంతోమంది పోలీసులతో లాఠీదెబ్బలు తిని, కేసుల పాలయ్యారు. వీరందరూ ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

మూడేళ్లు దాటినా...

రాష్ట్రం ఏర్పాటు తర్వాత అధిక
ప్రభుత్వంపై ఉద్యమకారులు
తమకు గుర్తింపు లభిస్తుందని
పార్టీ అధికారంలోకి వచ్చి మూ
మకారుల వైపు కన్నెత్తి చూడలే
టీఆర్ఎస్, జేఏసీలు ఇచ్చిన పి
మంది యువకులు ఆందోళన
తెలంగాణ, సకల జనుల సమ్మె
బస్సుల ధ్వంసం, ఉద్యోగుల
కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న వ
కోవడం, ఆంధ్రా పాలకుల్లారా
నినాదాలు చేసి పలువురు కేసు

ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలి




తెలంగాణ ఉద్యమంలో మేము యాదగిరిగుట్టకు వచ్చిన అప్పటి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని రాజీనామా చేయాలని అడ్డుకున్నాం. అలాగే యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనారసింహ స్వామి దేవస్థానం ఈఓ ఆంధ్రాకు చెందిన వ్యక్తి కావడంతో గో బ్యాక్ నినాదాలు చేసి అడ్డుకున్నాం. దీంతో కేసులు నమోదు చేశారు. రోజుల త
బడి కోర్టుల చుట్టూ తిరిగాం. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలి. బస్ పాస్, హెల్త్‌కార్డులు, డబు
బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి.

- బెజగం నాగరాజు, యాదగిరిగు

యాదాద్రిలో ఘనంగా నిత్యకల్యాణం

యాదగిరికొండ(ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు నిత్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిఅమ్మవార్లను ఉదయం పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపచేశారు. ఆలయంలో ఉదయం నిత్యారాధనలతో పాటు సహస్రనామార్చన వంటి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. సాయంకాలం స్వామి అమ్మవార్లను ప్రత్యేక గజవాహన సేవలో అధిష్టింపచేసి బాలాలయంలో ఊరేగించారు. అనంతరం వెండి జోడు సేవ నిర్వహించారు. అలాగే ఆంజనేయ స్వామికి 1108 తమల పాకులతో సహస్రనామార్చన చేశారు. స్వామి అమ్మవార్లకు తులసీ దళాలతో అర్చన చేశారు. భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నరసింహాచార్యులు, దోర్భలభాస్కర శర్మ, రఘు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


జానపద కళాకారుల ప్రదర్శన

వైభ

భువనగిరి
పురస్కరిం
జిల్లా కేంద్ర
లో రాష్ట్ర
ర్యంలో ఏ
లు ఆకట్టు
వినాయక్
ప్రజ్వలన
ర్భంగా క
డుతూ జా
నిల్లు అని,
లకు పూ
లకు ప్రభు
చెప్పారు.

...కేదీ ఉపాధి?

గొడ్డి.. లాఠీలతో చావు దెబ్బలు
ఉద్యమానికి ఊపిరిలూదిన
కరువైంది. నష్టపోయినా సరే
తమకు ఏదైనా చేస్తుందని..
డిన వారందరికీ నిరాశే
కు అండగా ఉంటామని
ఏర్పడి మూడేళ్లయినా వారి
కేసుల్లో నేటికీ కోర్టుల చుట్టూ
న్న పాపాన పోలేదు. ఉమ్మడి
రు వెయ్యి మందికి పైగా
దురుచూస్తున్నారు.



...ో పాల్గొన్న వారిని విస్మరించిన ప్రభుత్వం

- ...ో వెయ్యి మందికి పైనే..
- నాటి కేసుల్లో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్న వైనం
- ...్య సమరయోధుల తరహాలో గుర్తింపునివ్వాలని వేడుకోలు

...ారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ...ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆశపడ్డారు. అయితే టీఆర్ఎస్ ...ండేళ్లు దాటినా క్షేత్రస్థాయి ఉద్య ...దు. ఉద్యమ సమయంలో ...లుపునందుకుని వందలాది ...కార్యక్రమాలు చేపట్టారు. క్విట్ ...్మ, రైల్‌రోకో, రాస్తారోకో, ...విధులను అడ్డుకోవడం, అప్పటి ...ంత్రులను, ఎమ్మెల్యేలను అడ్డ ... గోబ్యాక్, జై తెలంగాణ అనే ...లపాలై జైలుకు వెళ్లారు. రాష్ట్ర

ఉద్యమకారుల డిమాండ్లు..

తమకు స్వాతంత్ర్య సమరయోధుల మాదిరిగా గుర్తింపు ఇవ్వాలని, వారికి లభించే ప్రోత్సాహకాలు వర్తింపజేయాలని తెలంగాణ ఉద్యమకారులు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని వేడుకుంటున్నారు.


ప్రభుత్వం కొన్ని కేసులను ఉపసంహరించుకోగా మరికొన్ని కేసులు కోర్టుల్లో కొట్టివేశారు. అయితే రైల్వే కేసుల్లో మాత్రం ఇంకా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

సమరయోధులుగా గుర్తించాలి



జేఏసీ పిలుపుతో భువనగిరిలో 50రోజులు ఆందోళన నిర్వహించాం. అప్పటి ఆంధ్రా పార్టీ కార్యాలయంపై దాడి చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపించారు. వారం రోజులు జైలులో ఉన్నా. రాష్ట్ర సాధన జరిగిన తర్వాత నాలాంటి వారెందరికో గుర్తింపు వస్తుందని ఆశపడ్డాం. కానీ, ఇంత వరకు అలాంటిదేమీ జరగలేదు. తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి

- చల్లగురుగుల రఘుబాబు, భువనగిరి



- ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు
- గృహహింస, లైంగిక వేధింపులు, స్త్రీల అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, కుటుంబ సమస్యలకు ఒకేచోట పరిష్కారం
- సత్వర సాయం అందించేందుకు '181' టోల్ ఫ్రీ సౌకర్యం
- శాశ్వత భవన నిర్మాణానికి రూ.36 లక్షలు మంజూరు

బాధిత మహిళలకు..

వన్‌స్టాప్ సెంటర్

నల్లగొండ :

బాధిత మహిళలు, బాలికలకు సాంత్వన చేకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం వన్‌స్టాప్ సెంటర్‌ను ప్రారంభించింది. వివిధ రకాల సమస్యలతో వేధింపులకు గురవుతున్న మహిళలు, బాలికల సంక్షేమాన్ని పరిరక్షించేందుకు వన్‌స్టాప్ సెంటర్ వేదికగా నిలవనుంది. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంగానే ఈ సెంటర్ మంజూరు చేసింది. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు ఒకే చోట అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ఈ సెంటర్ ప్రధాన ఉద్దేశం. గృహహింస, లైంగిక వేధింపులు, స్త్రీల అక్రమ రవాణా, ఈవ్‌టీజింగ్, కుటుంబ సమస్యలు ఇలా పలు రకాల సమస్యలకు ఒకే చోట పరిష్కారం చూపబడుతుంది. వాస్తవానికి 2013లోనే నిర్భయ, సఖి వంటి పేర్లతో ప్రాచుర్యం పొందిన కౌన్సెలింగ్ సెంటర్ పేరు మార్చి దాంతో పాటు కొన్ని మార్పులు చేసి కొత్తగా ప్రారంభించారు.

అందించే సేవలు..

బాధిత మహిళలు, బాలికల సమస్య పరిష్కారానికి వివిధ రకాల చోట్లకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఒకేచోట వారికి కావాల్సిన సేవలన్నీ అనగా వైద్యం, న్యాయపరమైన సేవలు, పోలీస్, సైకాలిజిస్ట్ కౌన్సెలింగ్ సేవలతో పాటు తాత్కాలిక నివాస సౌకర్యం కూడా ఒకచోట అందిస్తారు. సత్వర సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా '181' అనే టోల్ ఫ్రీ సౌకర్యాన్ని కల్పించింది. తద్వార బాధిత మహిళలు ఒక్క ఫోన్ కాల్ ద్వారా సాయం పొందడానికి వీలుగా ఉంటుంది.



ఒక్క ఫోన్ కాల్‌తోనే..

మహిళలకు ఏదేని సమస్య వచ్చినప్పుడు ఎక్కడికి వెళ్లాలి..? ఎవరిని సంప్రదించాలి..? అనే సందేహం కలుగుతుంది. అలాంటి వాటన్నింటిని నివృత్తి చేసేందుకు ప్రభుత్వం 181 టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేసింది. ఈ ఫోన్ నంబర్‌కు కాల్ చేయగానే సమస్య పరిష్కరించేందుకు వెంటనే వారి ఫోన్ కాల్ సమాచారం పోలీస్, మహిళా శిశు అధికారి, వైద్యుడు, న్యాయవాది, కౌన్సిలర్, లైంగిక వేధింపుల కమిటీ, ఇంటర్నల్ ఫిర్యాదు కమిటీ ఇలా తదితర శాఖలకు కాల్ డైవర్ట్ చేస్తారు. తద్వార బాధిత మహిళలకు న్యాయం జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. గతంలో ఈ సెంటర్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఉండేది. ఇప్పుడు అక్కడి నుంచి ఈ సెంటర్ బాధ్యతల్ని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖకు అప్పగించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ సెంటర్ కార్యాలయం ప్రకాశంబజార్‌కు వెళ్లే మార్గంలో పాత ఏజేసీ బంగ్లాలో ఏర్పాటు చేశారు. వన్ స్టాప్ సెంటర్ పక్కా భవనాన్ని నిర్మించేందుకు కేంద్రం రూ.36 లక్షలు మంజూరు చేసింది. భవన నిర్మాణానికి అవసరమయ్యే స్థలం కోసం జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు లేఖ రాశారు. కానీ అక్కడి నుంచి స్పందన రాకపోవడంతో జిల్లా అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నారు.

...వంగా జానపద జాతర

: ప్రపంచ జానపద దినోత్సవాన్ని ...చుకుని మంగళవారం భువనగిరి ...ంలోని టీటీడీ కల్యాణ మండపం ... భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వ ...ర్పాటు చేసిన జానపద కళారూపా ...కున్నాయి. జాయింట్ కలెక్టర్ జి.ర ... ఈ కార్యక్రమానికి హాజరై జ్యోతి ... చేసి ప్రారంభించారు. ఈసంద ...కళాకారులను ఉద్దేశించి మాట్లా ...నపద కళలకు తెలంగాణ పుట్టి ... అంతరించిపోతున్న జానపద కళ ...్వ వైభవం తీసుకొచ్చి కళాకారు ...త్వం ప్రత్యేక గుర్తింపునిస్తుందని ... ఈసందర్భంగా నిర్వహించిన ఒగ్గుడోలు, బుర్రకథ, కోలాటం, చిందుయక్షగానం కళాప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతకుముందు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కళా ప్రదర్శనలతో జానపద కళాకారులు ర్యాలీగా టీటీడీ కల్యాణ మండపానికి చేరుకున్నారు. ఈర్యాలీని డీఆర్ఓ రావుల మహేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీపీఆర్ఓ జగదీష్, అదనపు పీఆర్ఓ వెంకటేశం, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు సంజయ్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జేసీ రవినాయక్



డప్పు కళాకారుల ప్రదర్శన

టీఆర్ఎస్ సర్కార్‌ను కూల్చేస్తాం

- అదే టీ–మాస్ లక్ష్యం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

సాక్షి, యాదాద్రి : రాష్ట్రంలో భూస్వామ్య పెట్టుబడిదారి ప్రభుత్వాన్ని కూల్చడమే టీమాస్ లక్ష్యమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ఏఆర్‌గార్డెన్‌లో టీమాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక సమానత్వం కోసం టీమాస్ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎంబీసీ కుల వర్గీకరణ చేయకుండానే రూ.కోట్ల నిధులు మంజూరు చేసి మరోసారి బీసీలను ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. విద్య, రాజకీయ రంగాల్లో ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 19శాతం రిజర్వేషన్లు పెంచడంతోపాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెంచాలన్నారు. దేశంలో


హాజరైన నాయకులు, ప్రజలు


మాట్లాడుతున్న గద్దర్

52శాతంగా ఉన్న బీసీలకు కేవలం పార్లమెంట్‌లో 19సీట్లు మాత్రమే ఉన్నాయన్నారు. అన్ని కులాల వారు సంస్కృతి, సంప్రదాయలను సమాన రీతిలో గౌరవించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సామాజిక వర్గాల వాటా ఆధారంగా రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలో జిల్లాలోని ప్రతి మండలం, గ్రామాల్లో టీమాస్ కమిటీలు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో పేదవాడికి కష్టం వస్తే అండగా నిలుస్తుందన్నారు.

ప్రజాశక్తి ముందు ఏశక్తి నిలవదు : గద్దర్

ప్రజాశక్తి ముందు ఏశక్తి నిలవదని ప్రజాయుద్ధనౌక, టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు గద్దర్ అన్నారు. తెలంగాణ విముక్తికి తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక తెలంగాణను సాధించుకునేంతా వరకు ఉద్యమాలు జరిగాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా భువనగిరిలో బెల్లి లలిత ప్రాణత్యాగం చేసిందన్నారు. భువనగిరి రాజకీయ తీర్మానాలకు ప్రసిద్ధి చెందిందన్నారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం ఎక్కువని, దానిని దెబ్బతిన్న ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తెలంగాణ ఉద్యమానికి భువనగిరి చరిత్ర ఎంతో కీలకమైందన్నారు. ఈసందర్భంగా రాష్ట్రంలో జరిగిన ఉద్యమ తీరును, ఆత్మబలిదానం, సామాజిక సమానత్వం, టీమాస్ లక్ష్యంపై కళా ప్రదర్శన ద్వారా సభికులను గద్దర్ ఎంతగానో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల నాయకులు చేరుపల్లి సీతారాములు, పల్ల ఆశయ్య, శ్రీరాం నాయక్, ధర్మానాయక్, కూరపాటి రమేష్, సిర్పంగ శివలింగం, బెల్లి కృష్ణ, అబ్దుల్ ఖాదీర్, అజయ్‌కుమార్, సాయిబాబా, ఎండి.జహంగీర్, బట్టు రామచంద్రయ్య, మాటూరి బాలరాజు, చిలుకమారి గణేష్, ధారావత్ గణేష్‌నాయక్, బట్టుపల్లి అనురాధ, జాన్‌వేస్లీ, మేడి పాపయ్య, కందగట్ల స్వామి, దాస్‌రాం నాయక్, ఎండీ.అబ్బాస్, శోభన్‌నాయక్, రావుల రాజు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమకు ప్రోత్సాహకాలు

- మంత్రి జగదీశ్‌రెడ్డి


బీమా పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

అర్వపల్లి : రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక పోత్సాహకాలు కల్పిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించి అర్వపల్లిలో మంగళవారం పాడి పశువుల బీమా పథకాన్ని ఆయన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో తొలుత ఇక్కడే ఈపథకాన్ని ప్రారంభిచామని చెప్పారు. ఈపథకంలో రైతులు బీమా కింద 20శాతం చెల్లిస్తె ప్రభుత్వం 80శాతం కడుతుందన్నారు. రైతులకు, పశువులకు బీమా వర్తిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగు నీరందించడానికి సీఎం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలో ఏర్పాటు కానున్న రైతు సమన్వయ కమిటీలు ప్రపంచానికి దిక్సూచి కానున్నాయని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు సంబందించి పాడి పశువుల బీమా సబ్సిడీ సొమ్ము రూ.60లక్షలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి పథకాన్ని ప్రారంభించి వివిధ రకాల పశువుల ప్రదర్శనను తిలకించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో డీఎల్‌డీఏ ఉమ్మడి జిల్లా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, జేడీ నర్సింహారెడ్డి, ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, మార్కెట్ ఛైర్పర్సన్ పాశం విజయయాదవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంద అమల, ఏడీ డాక్టర్ శ్రీనివాస్‌రావు, రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పులి సైదులు, డాక్టర్ బత్తుల రవి, నాగమల్లేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ వెంకన్న, కుంట్ల సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పున్న ప్రమీల, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

నల్లగొండ కల్చరల్ : వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ వీరయ్యావర్మ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. డిసెంబర్ 3న నిర్వహించే ప్రపంచ వికలాంగుల దినోత్సవంలోగా విలీనం చేసిన వికలాంగుల శాఖను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంత్యోదయ కార్డులను రద్దుచేశారని, వికలాంగుల పెన్షన్‌లను రూ.1500లకు పెంచిన మాటే కాని ఎన్నడూ సక్రమంగా అందించిన పాపాన పోలేదన్నారు. సమావేశంలో చుక్క సైదులు, కిన్నెర శ్రీనివాస్, లతీఫ్, సతీష్, సురేందర్ లున్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వవిప్ సునీత



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ సునీత

ఆలేరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్ సునీత కోరారు. ఆలేరులోని లక్ష్మీగార్డెన్‌లో మంగళవారం కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార వి భాగం నల్లగొండ శాఖ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ప్ర భుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై పలువురికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ యువత ధృడసంకల్పంతో అనుకున్న లక్షాలను సాధించాలన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే స్వాతంత్ర సమరయోధులను కూడా ఘ నంగా సన్మానించారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచారశా ఖ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేసి రవినాయక్, ఆర్డీఓ భూపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, ఏఎంసీ చైర్మన్ సుమలత, ఎంపీపీలు కాసగళ్ల అనసూయ, కాంభోజు భాగ్యశ్రీ, తహసీల్దార్ మే కల విజయకుమారి, సీడీపీవో చంద్రకళ పాల్గొన్నారు.

మనసున్న మారాజు కేసీఆర్

పేదలు, రైతులు, మహిళల కష్టాలు ఎరిగిన మారాజు సీఎం కేసీఆర్ అని ప్రభుత్వవిప్ గొంగిడి సునీత కొనియాడారు. ఆలేరు, మోటకొండూరు, ఆత్మకూరు(ఎం) మండలాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను, సాదాబైనామాల ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు.

విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు
- నవంబర్ 1న జిల్లాకు లక్ష్మణ్ యాత్ర


సమావేశంలో మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

సాక్షి, యాదాద్రి : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ మేరకు వినతిపత్రం అందజేసి మీడియాతో మాట్లాడారు. దేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే హైదరాబాద్ సంస్థానంలో ఉన్న తెలంగాణ ప్రజలకు మాత్రం సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. అందుకే ఆరోజును విమోచన దినంగా జరపాలన్నారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటకలు సెప్టెంబర్ 17ను విమోచన దినంగా నిర్వహిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం నిర్వహించకపోవడం దారుణమన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహించడంలో సీఎం కేసీఆర్ వివక్ష చూపుతున్నారన్నారు. సీఎం విధానాలను ప్రజలకు తెలియజేయడానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన యాత్ర సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం నుంచి యాత్ర మొదలై 6గంటలకు భువనగిరికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ అభిమానులు అన్ని వర్గాల ప్రజలు అమరవీరుల యాత్రకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు జిల్లా కార్యాలయంలో బీజేపీ పదాధికారుల సమావేశం జరిగింది. కార్యక్రమాల్లో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, హైండ్లూమ్ బోర్డు డైరెక్టర్ కర్నాటి ధనుంజయ్య, పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేష్, దొంతిరి శ్రీధర్ రెడ్డి, నర్ల నర్సింగరావు, పడమటి జగన్మోహన్‌రెడ్డి, నీలం రమేష్, ఎన్నం శివకుమార్, నరేష్‌నాయక్, రంగారెడ్డి, బడుగు జహంగీర్, రావుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

- వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విజయరాఘవన్
- చట్టాన్ని పరిరక్షించేందుకు కూలీలు ఉద్యమించాలని పిలుపు

కోదాడఅర్బన్ : ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రపన్నుతోందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ ఎ.విజయరాఘవన్ ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉద్యమించి చట్టాన్ని పరిరక్షించుకోవాలని పిలునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న మహిళా వ్యవసాయ కార్మికుల రాష్ట్ర స్థాయి సదస్సు మంగళవారం పట్టణంలోని ఆర్ఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సదస్సు ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా 12కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఉండగా వారిలో అధిక శాతం మహిళలే ఉన్నారన్నారు. మహిళా కూలీల సంక్షేమానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మహిళా కూలీలకు సరైన వైద్యం, ఉపాధి, వారి పిల్లలకు సరైన విద్యా సౌకర్యాలు లభించడం లేదన్నారు. మహిళా కూలీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి: ఎమ్మెల్యే పద్మావతి

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కోరారు. మహిళలు తమ హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో మహిళలకు స్థానం కల్పించకపోవడం ప్రభుత్వ వైఖరికి అద్దం పడుతున్నదన్నారు. సదస్సు ప్రారంభానికి ముందు సంఘం


సదస్సులో మాట్లాడుతున్న విజయరాఘవన్

జెండాను జిల్లా అధ్యక్షురాలు వెలిదె పద్మావతి ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పలువురు సంఘం నాయకులు నివాళులర్పించారు. సదస్సులో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బి.వెంకట్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.నాగయ్య, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రసాద్, ఆర్.వెంకట్రామయ్య, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి హైమావతి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమ, నాయకులు ముల్కలపల్లి రాములు, జుట్టుకొండ బసవయ్య, బొప్పు పద్మ, గద్దల రత్తమ్మ, మట్టపల్లి సైదులు, కుక్కడపు ప్రసాద్, బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వీరాంజనేయులు, ముత్యాలు, రాధాకృష్ణ, సూర్యనారాయణ, వెంకటనారాయణ ఉన్నారు.

మనీ FOCUS సాక్షి
బుధవారం ఆగస్టు | 30 | 2017
పేజీ 11



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

“ ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ)కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.





చిట్టా దొరికింది.. రికవరీ.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.

అధికార్ల బాగోతం

ఉన్నతాధికారుల కనుసన్నల్లో అద్దె కార్ల వ్యవహారం
ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా

ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు
ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లూ చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్ఎంసీలో పెంచిన మొత్తం

“ బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్లపై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టుల్లోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం

❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్లు స్పష్టమైంది.

❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.

❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.

❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.



వెండితెర



అర్జున్‌రెడ్డి : నవ్య
11.00, 2.00, 6.00, 9.00
వివేకం : కిశోర్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక : తేజా మూవీమ్యాక్స్
11.00, 2.00, 6.00, 9.00
వీఐపీ – 2 : అలంకార్
11.00, 2.00, 6.00, 9.00
ఫిదా : (తిరుమల) వీఆర్‌డీఆర్ సినిమాస్



రోడ్డుపై వరినాట్లు

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : మండల పరిధిలోని ఏపూరు గ్రామానికి చెందిన మహిళలు సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో వరినాట్లు వేసి మంగళవారం వినూత్నంగా నిరసన తెలిపారు. ఆవిరె అప్పయ్య, ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా..

నియోజకవర్గ వ్యాప్తంగా గణేశ్ విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు చేసి నైవేధ్యాలు సమర్పించారు. బైరు యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మాజీ మంత్రి ఆర్డీఆర్ పూజలు చేశారు.

\- సాక్షి, నెట్‌వర్క్



సూర్యాపేట : విద్యానగర్‌లో అన్నదానం చేస్తున్న దాతలు



బైరు యువసేన ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న దామోదర్‌రెడ్డి



సూర్యాపేట : పిల్లలమర్రిలో ఎంపీపీ జానయ్య



ఆత్మకూర్(ఎస్) : దాచారంలో..



23వ వార్డులో టీఆర్‌ఎస్ నాయకుడు లవకుశ ఆధ్వర్యంలో..

ఘనంగా నాగార్జున జన్మదిన వేడుకలు

భానుపురి(సూర్యాపేట) : యువసామ్రాట్ అక్కినేని నాగార్జున జన్మదినం సందర్భంగా స్థానిక సూర్యాపేటలో అక్కినేని ఫ్యాన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.నరేందర్ నాయుడు ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మంగళవారం కేక్ కట్ చేశారు. కొప్పుల వేణారెడ్డి, బైరు వెంకన్నగౌడ్, అయూబ్‌ఖాన్, సయ్యద్‌సలీం, ప్రవీణ్, బైరు సాయి, అఖిల్, మర్రిపల్లి సుధీర్, శివ, జహంగీర్ పాల్గొన్నారు.

సంస్మరణ సభను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్ : నైజాం, నవాబు ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన వీరుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించి సెప్టెంబర్ 17ను విమోచన దినంగా నిర్వహించాలని దొంగరి యుగేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో నైజాం, నవాబుకు వ్యతిరేకంగా నిర్వహించిన సాయుధ పోరాటంలో పాల్గొని సహాయ సహకారాలు అందించిన వారిని గుర్తించి తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు.

గుడుంబా రహితంగా తీర్చిదిద్దాలి



కాంటాలు అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

సూర్యాపేటరూరల్ : గుడుంబా రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని సూర్యాపేట ఎంపీపీ వట్టే జానయ్యయాదవ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయంలో గతంలో గుడుంబా విక్రయించి కేసులు నమోదైన వారికి ఉపాధి కల్పించేందుకు మంజూరైన యూనిట్లలో భాగంగా కిరాణ దుకాణం, చికెన్ దుకాణదారులకు సంబంధించిన బోర్డులు, కాంటాలు, ఫ్లోర్ మిలులు ఎంపీపీ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగిరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనువాసరావు, బాణోత్ కేశవ్‌నాయక్, సుధీర్ ఉన్నారు.

రెండు క్వింటాళ్ల తెల్లబెల్లం పట్టివేత

సూర్యాపేటక్రైం : జిల్లా కేంద్రంలో ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన తెల్లబెల్లాన్ని సూర్యాపేట పట్టణ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. వివరాల ప్రకారం పట్టణంలోని అన్నాదురై నగర్‌కు చెందిన వ్యాపారి కోట వెంకన్న ఇంట్లో అక్రమంగా రెండు క్వింటాళ్ల తెల్ల బెల్లాన్ని నిల్వ ఉంచాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌ఐ జానకిరాములు సిబ్బందితో కలసి వెంకన్న నివాసంపై దాడులు నిర్వహించారు. దాడుల్లో రెండు క్వింటాళ్ల తెలబెల్లం బయట పడింది. బెల్లాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. వెంకన్నపై కేసు నమోదు చేశారు. దాడుల్లో ఐడీ పార్టీ పోలీసులు శనగాని వెంకన్నగౌడ్, చామకూరి శ్రీనివాస్‌గౌడ్‌లు ఉన్నారు.

Zone Guide

పేరెంట్స్ కమిటీ నియామకం

సూర్యాపేట : బాల కేంద్రంలో పేరెంట్స్ కమిటీని మంగళవారం నియమించారు. అధ్యక్షుడిగా అనంతుల కృపాకర్, ఉపాధ్యక్షుడిగా తాహేర్‌పాషా, కవితారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మోహన్, సహాయ కార్యదర్శిగా రాజేంద్రప్రసాద్, సరస్వతి, కోశాధికారిగా మధుసూధన్‌రెడ్డిని నియమించారు. అంతకుముందు బాలకేంద్రం వ్యవస్థాపకుడు రామయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సబ్ జైలర్ నెహ్రూ, సూపరింటెండెంట్ పేరిణి వెంకట్, డ్రాయింగ్ మాస్టర్ సత్యం, ఆర్ట్ ఇన్‌చార్జ్ రాధాక్రిష్ణారెడ్డి, నాగరాజు, మానస, నాగవల్లి, పద్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామశాఖ ఎన్నిక



మధుకర్‌రావు

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : మండల పరిధిలోని ఇస్తాళ్లాపురంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖను ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా సాగి మధుకర్‌రావు, ఉపాధ్యక్షుడిగా రాచకొండ గోవర్ధన్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా దుర్గారావు, మున్న లింగయ్య, కంఠం తదితరులను ఎన్నుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెన్‌పహాడ్(సూర్యాపేట) : ఓపెన్ టెన్త్ విద్యనభ్యసించే విద్యార్థులు వచ్చే నెల 4వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఓపెన్ స్కూల్స్ కో ఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయుడు మెంచు వెంకన్నగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల్గిన విద్యార్థులు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

టీజీవీపీ అధికార ప్రతినిధిగా మహేశ్

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధికార ప్రతినిధిగా మండల పరిధిలోని నెమ్మికల్లు గ్రామానికి చెందిన ఆడెపు మహేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ మంగళవారం నెమ్మికల్లులో నియామకపత్రం అందించారు.

ఇంటర్వ్యూ



వి.సునీతామోహన్
అంశం : గణేశ్ ఉత్సవాలు
డీఎస్పీ, సూర్యాపేట

ప్రశ్న : సూర్యాపేట డివిజన్‌లో ఎన్ని గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారు?
డీఎస్పీ : సూర్యాపేట డివిజన్‌లోని తుంగతుర్తి, సూర్యాపేట పట్టణాల్లో కలిపి మొత్తం 1380 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు.
ప్రశ్న : గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి విగ్రహాలు పెరిగాయా?
డీఎస్పీ : గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం చవితికి అదనంగా మరో 260 మేరకు విగ్రహాలు పెరిగాయి.
ప్రశ్న : ఉత్సవ కమిటీ సభ్యులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?
డీఎస్పీ : శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా శాంతియుతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి. శోభాయాత్ర, నిమజ్జన వేడుకలకు శాంతియుతంగా నిర్వహించుకోవాలి.
ప్రశ్న : బందోబస్తులో ఎంత మంది పోలీసులు ఉన్నారు.
డీఎస్పీ : ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు గాను సూర్యాపేట డివిజన్‌లో ముగ్గురు సీఐలతో పాటు 13 మంది ఎస్‌ఐలు, 76 మంది ఏఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో పాటు ట్రైనింగ్‌లో ఉన్న కానిస్టేబుళ్లు 160 మందిని సైతం బందోబస్తులో వినియోగించుకుంటున్నాం.
ప్రశ్న : డీజే సౌండ్ సిస్టమ్‌పై చర్యలు చేపడుతున్నారా?
డీఎస్పీ : డివిజన్‌లో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద ఎక్కడా కూడా డీజే సిస్టమ్‌కు అనుమతులు ఇవ్వలేదు.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికల్స్‌లో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంచీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, అయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, అయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికల్స్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టిన పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బీహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
   1) Kazakhstan 2) Tajikistan
   3) Kyrgyzstan 4) Uzbekistan
   5) None of these
2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
   (He succeeded Justice J.S. Khehar)
   1) Justice Deepak Gupta
   2) Justice Dipak Misra
   3) Justice Arun Mishra
   4) Justice Ranjan Gogoi
   5) Justice Kurian Joseph
3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
   (It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
   1) Bill Murray
   2) Eddie Murphy
   3) David Letterman
   4) Neil Simon
   5) None of these
4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
   1) Geneva, Switzerland
   2) New York, USA
   3) Cancun, Mexico
   4) Havana, Cuba
   5) Nairobi, Kenya
5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
   1) Bihar
   2) Odisha 3) West Bengal
   4) Assam
   5) Arunachal Pradesh
6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
   1) Emma Stone
   2) Megan Fox
   3) Emma Watson
   4) Anne Hathaway
   5) Natalie Portman
7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
   (TED stands for Technology, Entertainment and Design)
   1) Akshay Kumar
   2) Shah Rukh Khan
   3) Aamir Khan
   4) Amitabh Bachchan
   5) None of these
8. The Organization of American States (OAS) is headquartered in:
   1) Ottawa 2) Santiago
   3) Mexico City
   4) Washington, D.C.
   5) Buenos Aires
9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
   1) Bolivia 2) Cuba
   3) Venezuela 4) Costa Rica
   5) Ecuador
10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
    1) Israel 2) Vatican
    3) Saudi Arabia
    4) Germany 5) Italy
11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
    1) Kerala 2) Puducherry
    3) Tamil Nadu 4) Goa
    5) Karnataka
12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
    1) Trygve Lie
    2) Dag Hammarskjold
    3) U Thant
    4) Kurt Waldheim
    5) Boutros Boutros-Ghali
13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
    1) March 29 2) April 29
    3) May 29 4) June 29
    5) July 29
14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
    1) Philadelphia
    2) Beloved
    3) A Master Builder
    4) The Silence of the Lambs
    5) Rachel Getting Married
15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
    1) Maya Gurung
    2) Pema Diki Sherpa
    3) Lhakpa Sherpa
    4) Nimdoma Sherpa
    5) Pujan Acharya
16. Which is the first country to have national plan for disaster risk reduction?
    1) Australia 2) Canada
    3) UK 4) India
    5) Mexico



BANK POs, Clerks & Groups

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
    1) R.K. Pachnanda
    2) Rajiv Jain
    3) K. Durga Prasad
    4) Anil Dasmana
    5) Rajiv Rai Bhatnagar
18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
    1) Natwar Singh
    2) Jairam Ramesh
    3) P. Chidambaram
    4) Ashwani Kumar
    5) Jaswant Singh
19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
    1) Indra 2) Yudh Abhyas
    3) Varuna 4) Sampreeti
    5) Konkan
20. Which of the following days was celebrated on April 22, 2017?
    1) Science Day
    2) Earth Day
    3) Technology Day
    4) Diabetes Day
    5) None of these
21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
    1) Kailash Satyarthi
    2) Gulzar
    3) Sourav Ganguly 4) Rekha
    5) Hema Malini
22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
    1) Canada 2) Ireland
    3) Poland 4) Australia
    5) New Zealand
23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Kharagpur for the development of a Happiness Index?
    1) Punjab 2) Haryana
    3) Madhya Pradesh
    4) Andhra Pradesh
    5) West Bengal
24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
    1) Haiti 2) Cuba
    3) Panama 4) Bahamas
    5) Dominican Republic
25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
    1) Tamil Nadu
    2) Kerala 3) Goa
    4) Karnataka
    5) Rajasthan
26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
    1) Samantha Pierre (Canada)
    2) Ary Trava (Mexico)
    3) Srishti Kaur (India)
    4) Nicole Obando (Costa Rica)
    5) None of these
27. Who is the Present Prime Minister of France?
    1) Emmanuel Macron
    2) Edouard Philippe
    3) Bernard Cazeneuve
    4) Manuel Valls
    5) Francois Hollande
28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
    1) Vasudhara Raje
    2) Mamata Banerjee
    3) Manik Sarkar
    4) Pawan Kumar Chamling
    5) Naveen Patnaik
29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
    1) Yes Bank
    2) Axis Bank
    3) Federal Bank
    4) Kotak Mahindra Bank
    5) South Indian Bank
30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
    1) Bhopal 2) Indore
    3) Darbhanga 4) Beas
    5) Jammu
31. Which of the following micro finance institutions became a commercial bank?
    1) Disha 2) Janalakshmi
    3) Ujjivan 4) Bandhan
    5) Equitas
32. In which country is the International Criminal Court (ICC) located?
    1) Italy 2) Netherlands
    3) France 4) Switzerland
    5) Russia
33. Which of the following regulates commodities market?
    1) FCI 2) IRDAI
    3) SEBI 4) RBI
    5) PFRDA
34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
    1) Russia 2) Germany
    3) Ukraine 4) France
    5) Spain
35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
    1) South Korea
    2) Sudan 3) Singapore
    4) Seychelles
    5) Slovakia
36. Which football team won the prestigious I-League title in April 2017?
    1) Mohan Bagan
    2) Minerva Punjab
    3) Aizawl 4) East Bengal
    5) Shillong Lajong
37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
    1) Russia 2) Finland
    3) Australia 4) Argentina
    5) Germany
38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
    1) Novak Djokovic
    2) Rafael Nadal
    3) Dominic Thiem
    4) Alexander Zverev
    5) Carlos Moya
39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
    1) Anish Giri
    2) Abhijeet Gupta
    3) Gata Kamsky
    4) John Pigott
    5) None of these
40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
    1) Padmini Rout
    2) Dronavalli Harika
    3) Mary Ann Gomes
    4) R. Vaishali
    5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ప్రపంచం చూపు

తెలంగాణ రైతు వైపు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



హాజరైన అధికారులు, రైతులు

- 2020 నాటికి కోటి ఎకరాలకు సాగునీరు
- వ్యవసాయమంటే గౌరవంగా చెప్పుకునే పరిస్థితి రావాలి
- వచ్చే జూన్ నుంచి రెండు పంటలకు నీరు
- వ్యవసాయశాఖ, ఆత్మ సమన్వయ సమావేశంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) :

తెలంగాణ రైతుల వైపు ప్రపంచం చూసే రోజులు త్వరలో రాబోతున్నాయని, రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటుతో రైతుల్లో సమగ్ర మార్పు రాబోతుందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం, రైతు గురించి మాట్లాడేవారే కరువయ్యారని విమర్శించారు. గతంలో రైతులు తాము తయారు చేసుకున్న ఎరువులు, విత్తనాలనే వాడే వారని.. గత ప్రభుత్వాలు వీటిపై అపోహలు సృష్టించి రైతులు దళారుల వద్దకు వెళ్లేలా చేశాయన్నారు. మూడేళ్ల టీఆర్ఎస్ పాలనలో రైతును రాజును చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. రైతులు వ్యాపారులపై ఆధారపడే దుస్థితి పోవాలనే ఉద్దేశంతో గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భూసర్వే నిర్వహించి ప్రతి రెండువేల హెక్టార్లకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమిస్తున్నామన్నారు. 2020 నాటికి కోటి ఎకరాల మాగాణిని ఏర్పాటు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే జూన్ వరకు సూర్యాపేట జిల్లా పరిస్థితి మారనున్నదని మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాకు రెండు పంటలకు నిరంతరాయంగా నీరందుతుందని తెలిపారు. కలెక్టర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ రైతు ఆధాయం రెట్టింపు కావాలనే ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. 1980లో ఎస్సారెస్పీ కాల్వ సర్వే చేసినా నేటికీ పూర్తి కాకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ కిరణ్‌కుమార్, డీఏఓ జ్యోతిర్మయి, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు గోపాల్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న అధికారి వెంకట్‌రెడ్డి


సూర్యాపేటటౌన్ : జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన క్రీడాపోటీలు ఉత్సాహంగా సాగాయి. క్రీడ ప్రారంభానికి ముందు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకట్ రెడ్డి మాట్లాడారు. 14 నుంచి 17ఏళ్ల లోపు బాలబాలికలకు అథ్లెటిక్స్, 17 నుంచి 19 ఏళ్ల లోపు బాలురకు అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, పీఈటీలు పాల్గొన్నారు.

కలకోవను సందర్శించిన ట్రైనీ కలెక్టర్



మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ ఉదయ్‌కుమార్

మునగాల (కోదాడ) : సమస్యాత్మక గ్రామంలో ప్రజాసమస్యలపై అవగాహన కోసం మండలంలోని కలకోవ గ్రామాన్ని మంగళవా రం ట్రైనీ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సందర్శించారు. గ్రామంలో వివిధ వర్గాల ప్రజలు కలసి అధికారుల పనితీరు, గ్రామంలో సమస్యలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచా యతీ కార్యాలయంలో పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. గ్రామంలో రాజకీయ ఘర్షణలకు తావివ్వకుండా గ్రామాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన పలువురు గ్రామపెద్దలకు సూచించారు. ఆయన వెంట మండల తహసీల్దార్ ఎల్.భద్రయ్య, పంచాయతీ కార్యదర్శి వసంత, వీఆర్ఓ, సర్పంచ్ చిర్రా శ్రీనివాస్ ఉన్నారు.





హుజూర్‌నగర్ : పట్టణంలోని దీక్షిత్ నగర్ సమీపంలో లింగగిరి మేజర్ ఎన్ఎస్‌పీ కాల్వలో భారీగా చెట్లు పెరిగి చెత్తా చెదారం పేరుకు పోయి ఆనవాళ్లు కనిపించడం లేదు.

ఫొటో పంపినవారు : కె.మధుసూదన్‌రెడ్డి, వైస్ఎంపీపీ, హుజూర్‌నగర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

శిథిల భవనం.. పదిలమేనా..?

- పెచ్చులూడుతున్న వ్యవసాయశాఖ కార్యాలయం
- వర్షానికి తడుస్తున్న ఫైళ్లు
- పట్టించుకోని అధికారులు



నేరేడుచర్ల వ్యవసాయశాఖ కార్యాలయం , కార్యాలయంలో దెబ్బతిన్న కిటికీ, వర్షానికి చేరిన నీరు

నేరేడుచర్ల : రైతుకు వచ్చిన కష్టం ఆ కార్యాలయానికి కూడా వచ్చింది. అన్నదాతకు మండల స్థాయిలో విస్తృత సేవలు అందించే కార్యాలయం శిథిలావస్థకు చేరి బక్కరైతు సరసాన నిలబడింది. ఏటికేడు పంటల దిగుబడులు రాక అప్పుల ఊబిలో కూరుకు పోతున్న కర్షకుడి మాదిరిగానే పాలకులు, అధికారుల అలసత్వంతో మండల వ్యవసాయ కార్యాలయం నేలమట్టం అవుతుందెమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. నేరేడుచర్ల వ్యవసాయాధికారి కార్యాలయం శిథిలావస్థకు చేరింది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కార్యాలయం తలుపులు, కిటికీలు చెదలు పట్టి ఊడిపోయాయి. స్లాబ్‌పైన పెచ్చులు ఊడిపోవడంతో వర్షపునీరు కార్యాలయంలోకి చేరుతోంది. ఇటీవల రైతు సమగ్రసర్వేకు సంబంధించిన వివరాలను కార్యాలయంలో భద్రపరచగా అవి వర్షానికి తడిసిపోయాయి. దీంతో కార్యాలయం ఇరుకుగా ఉండడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కిటికీ సువ్వలు సైతం ఊడిపోవడంతో రక్షణ లేకుండా పోయింది. ప్రభుత్వం గ్రామాల్లో క్లస్టర్ కార్యాలయాల నిర్మాణానికి స్థలాన్ని సేకరించడం హార్షనీయమైనప్పటికీ మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ కార్యాలయానికి కూడా నిధులు కేటాయించి అన్ని వసతులతో నూతన భవనాన్ని నిర్మించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రికార్డులు తడుస్తున్నాయి..



వర్షం వస్తే కార్యాలయంలోని రైతుల రికార్డులు తడిసిముద్దవుతున్నాయి. స్లాబ్‌గోడలు నెర్రలు బారీ వర్షపునీరు లీకేజీ అవుతోంది. దీని వల్ల సిబ్బంది, రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం.

-బి.శ్రీనివాస్, ఏఓ

న్యూస్ బాక్స్

ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కీడ్రాకారులు

హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో హెల్పింగ్ హ్యాండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని మంగళ వారం ఘనంగా జరుపుకున్నారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ హాకీ ఆడిన సమయంలో భారత్ స్వర్ణ యుగంగా నిలిచిందని కొనియాడారు. మూడు ఒలంపిక్ క్రీడలలో భారత్‌క్ గోల్డ్ మెడల్ సాదించాడని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో హాకీమాజీ క్రీడాకారుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, క్రీడాకారులు గోవింద్, రమేష్, అలీ, నాగేశ్వరరావు, ఆంజనేయులు, నరసింహారావు, నాగరాజు, నవీన్, సైదులు, నరేష్, వీరస్వామి, రవి, నర్సింహారావు, శ్రీను, వెంకటేశ్వర్లు, గోపాలం, పూర్ణ, గురవయ్య, మల్లయ్య, సత్యం, లింగయ్య, వీరయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్ : జాగతి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో సెప్టెంబర్ 26న నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయాలని జాగృతి రైతువిభాగం రాష్ట్ర కన్వీనర్ కేఎల్ఎన్.రావు కోరారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గిన్నిస్ రికార్డు కోసం 40 వేల మంది మహిళలతో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గం నుంచి 500 మంది మహిళలను ఈ సంబరాలలో పాల్గొనే విధంగా తరలిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కోకన్వీనర్ ఎస్‌కె.మస్తాన్, గోవర్ధన్, దుండిగల నారాయణ, సత్యనారాయణరెడ్డి, సద్దాంహుస్సేన్, సుధాకర్, మల్లేష్, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

తప్పనిసరిగా ఎంఆర్ టీకా వేయించాలి



హుజూర్‌నగర్ : విద్యార్థికి టీకా వేస్తున్న డాక్టర్ కల్పనా దుర్గ

హుజూర్‌నగర్ : తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మీజిల్స్ రుబెల్లా టీకాను తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి కల్పనాదుర్గ అన్నారు. మంగళ వారం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, 13వ వార్డులో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా టీకాల వినియోగం వల్ల జరిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వల్లపుదాసు యల్లమ్మ, విజ్ఞాన్ కరస్పాండెంట్ కొత్తా శ్రీనివాసరావు, హెచ్ఎంలు అంజయ్య, యతిపతిరావు, హెచ్ఈవోజానీపాషా, సూపర్‌వైజర్లు పార్వతి, ప్రమీల, దైదా వెంకటేశ్వర్లు, ఐ.రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మంగమ్మ, మాధవి, విజయ, అలివేలుమంగపాల్గొన్నారు.

విద్యార్థులకు టీకా వేయాలి

నేరేడుచర్ల : ముకుందాపురం ప్రాథమిక పాఠశాలలో మిజిల్స్–రుబెల్లా వ్యాధినివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ బొమ్మకంటి సైదమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాల పిల్లలందరూ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకొని ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఇమ్రాన్, హెచ్‌ఎం ఎం.సత్యనారాయణరెడ్డి, వైద్య సిబ్బంది ఎంపీ రమణ, ఉపేంద్ర, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో అవకతవకలపై విచారణ చేపట్టాలి

నేరేడుచర్ల : పాలకీడు ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన అవకతవలపై అధికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పాలకీడు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పీఏసీఎస్‌లో సుమారు కోటి రూపాయలకు పైగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చిన ఉన్నతాధికారులు స్పందించకపోవడం అమానుషమన్నారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి ముళ్ల జానయ్య, గొట్టే నాగయ్య, గొట్టే సైదులు, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిమజ్జనాలు క్రమపద్ధతిలో జరుపుకోవాలి



ఘాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ రమణారెడ్డి

మఠంపల్లి : కృష్ణానదిలో గణేష్ విగ్రహాలను నిమజ్జనాల సమయంలో ఉత్సవకమిటీ సభ్యులంతా పోలీసుల సూచనలను పాటించి క్రమపద్దతిలో జరుపుకోవాలని కోదాడ డీఎస్పీ రమణారెడ్డి అన్నారు. మంగళవారం మట్టపల్లి వద్ద గణేష్ విగ్రహాలు నిమజ్జనాలు చేసే కృష్ణానది ఘాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జనాలు చేసే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పడవలపై ఉన్న గజఈతగాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట సీఐ నర్సింహారెడ్డి ఉన్నారు.

లోకల్ వాయిస్

సన్నబియ్యం సరఫరా చేయాలి



హుజూర్‌నగర్ రూరల్ : ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేయాలి. దొడ్డు బియ్యం సరఫరా చేయడం వల్ల కేంద్రాల్లో వండే అన్నం లావుగా ఉంటుంది. దీంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి సన్నబియ్యాన్ని సరఫరా చేయాలి.

-నేలపట్ల అంజయ్యగౌడ్, గోపాలపురం


రోడ్డుకు మరమ్మతు చేయాలి



హుజూర్‌నగర్ రూరల్ : అమరవరం నుంచి బక్కమంతులగూడెం వెళ్లే దారిని అధికారులు మరమ్మతులు చేయించాలి. ఈ రోడ్డు హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు మండలాలకు వెళ్లడానికి చాలా సౌకర్యంగా, దగ్గరగా ఉంటుంది. అధికారులు స్పందించి తారురోడ్డుగా మార్చాలి.

-ఉస్తేల సైదిరెడ్డి, రైతు, అమరవరం

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



అర్జున్‌రెడ్డి : సాయిబాబా
సెల్: 9848698465
లై : శ్రీనివాస
సెల్: 08683-241083

ప్రభుత్వమే నిర్వహించాలి

గరిడేపల్లి : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారంగా నిర్వహించాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి షేక్ పాషా కోరారు. మంగళవారం కీతవారిగూడెంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ నాగసైదులు, పాషా, వీరాంజి పాల్గొన్నారు.

నిందితుడికి జరిమానా

హుజూర్‌నగర్ : మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డ నిందితుడికి మంగళవారం స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజుల తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే ఈనెల 27న చింతలపాలెం ఎస్‌ఐ పరమేశ్ స్థానికంగా వాహన తనిఖీలు చేపట్టాడు. ఈ క్రమంలో మేళ్లచెరువుకు చెందిన వేల్పుల మహేష్ మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. ఆయనపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేయగా నేరాన్ని అంగీకరించిన నిందితుడికి రూ.2 వేలు జరిమానా లేదా 30 రోజుల జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో ఆదేశించారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలి

మేళ్లచెరువు : కార్మికులుకు కనీస వేతన చట్టం అమలు చేయాలని సీఐటీయూ జిల్లాకార్యదర్శి శీతల రోషపతి డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం చింతలపాలెం మండలంలోని దొండపాడు పరిధిలోగల జువారి సిమెంట్ పరిశ్రమలో ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశంలో మాట్లాడారు. పరిశ్రమల్లో 5 సంవత్సరాల పాటు పనిచేసిన వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచేవరకు సీఐటీయూ ఆధ్వర్యంలో దశల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పరిమి వీరయ్య, అన్నపురెడ్డి నర్సింహరెడ్డి, రాంబాబు, రమేష్, అబ్దుల్ రఫి, శ్రీనివాసరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

జర్నలిస్టులకు హెల్త్ కార్డులందేలా చర్యలు

మఠంపల్లి : జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా హెల్త్ కార్డులందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెచ్-143 సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘంమండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాసాని యల్లయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కుక్కడపు రామారావు, ఉపాధ్యక్షులుగా బత్తుల నాగరాజు, జోజిరెడ్డి, వీరాంజనేయులు, మార్తి వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు


హుజూర్‌నగర్ : నిమజ్జనానికి తరలి వెళుతున్న భక్తులు


హుజూర్‌నగర్ రూరల్ : లక్కవరంలో..

హుజూర్‌నగర్ /హుజూర్‌నగర్ రూరల్ /మఠంపల్లి / గరిడేపల్లి /నేరేడుచర్ల : నినియోజకవర్గంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. హుజూర్‌నగర్ పట్టణంలోని వివిధ కాలనీలలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పీర్లకొట్టం బజారులో యాదవ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పలు వార్డుల్లోని గణేష్ విగ్రహాలను పట్టణంలో భాజా భజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించి కృష్ణానదికి నిమజ్జనానికి తరలి వెళ్లారు.


మఠంపల్లి : కుంకుమపూజలు చేస్తున్న మహిళలు


నేరేడుచర్ల : పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు

గుండెపోటుతో ఎంఈఓ మృతి

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండల విద్యాధికారి వడిత్యా దశరథ నాయక్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. తెల్లవారుజామున ఆయనకు గుండెపోటుతో రావడంతో మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 11 గంటల సమయంలో మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. దశరథ నాయక్ మృతి పట్ల ఎంపీపీ రమావత్ గీత రాంచందర్, తహసీల్దార్ కృష్ణానాయక్, ఎంపీడీఓ నాగపద్మజ, ఈవోఆర్‌డీ జ్యోతిలక్ష్మీలు, పలువురు అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నివాళులర్పించారు.

నివాళులర్పించిన డీఈఓ వెంకటనర్సమ్మ

దశరథ నాయక్ స్వగ్రామమైన పాలకీడు మండలం పాడ్య తండాను డీఈఓ వెంకటనర్సమ్మ సందర్శించి ఎంఈఓ మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన భార్య, పిల్లలను ఓదార్చారు. తక్షణ సాయం కింద ప్రభుత్వం తరఫున రూ.20 వేలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దశరథ నాయక్ మృతికి సంతాపంగా బుధవారం నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లోని ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎఎంఓ సైదులు, సెక్టోరియల్ ఆఫీసర్ రవినాయక్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి రాంబాబు, ఎంఈఓలు వెంకన్ననాయక్, చాంప్లా నాయక్, పీఆర్‌టీయూ నాయకులు వెంకటయ్య, వెంకటరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, యూటీఎఫ్ నాయకులు, శ్రీనయ్య, సాంబయ్య, సైదులు నాయక్ ఉన్నారు.


మృతదేహానికి నివాళులర్పిస్తున్న డీఈఓ వెంకటనర్సమ్మ

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

హుజూర్‌నగర్ : ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పట్టణ టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు ఎండి.జానీపాషా అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యోగులు చేపడుతున్న నిరసన కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచి ఉద్యోగులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎ.సత్యనారాయణ, ఎన్.రాజ్‌కుమార్, వేణు, నాగయ్య, పద్మ, భాస్కర్, ప్రకాశ్‌గౌడ్, వెంకటేశ్వర్లు,ప్రమీల పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఎంపీడీఓ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీఎన్‌జీఓ నేరేడుచర్ల యూనిట్ అధ్యక్షుడు రాంరెడ్డి మాట్లాడారు. తహసీల్దార్ కృష్ణనాయక్, ఎంపీడీఓ నాగపద్మజ, సూపరింటెండెంట్ మూర్తి, వీఆర్వోలు, వార్డెన్‌లు పాల్గొన్నారు.

గరిడేపల్లి : ఎమ్మార్సీలో ఉపాధ్యాయులు ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎల్. వెంకన్న నాయక్ మాట్లాడారు. మండల అధ్యక్షులు పణితి ఎల్లయ్య, పి. రాంబాబు, నాగయ్య, జానకిరాం, రాఘవరెడ్డి, నర్సింహ, సుమన్, వెంకటేశ్వర్లు, గుర్వయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


గరిడేపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

Zone Guide

గరిడేపల్లి ఎంపీడీఓగా నాగపద్మజ



గరిడేపల్లి : మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా కె.నాగపద్మజ నియమిస్తూ మంగళవారం సీఈఓ హనుమాన్‌నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. నేరేడుచర్ల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న నాగపద్మజ గరిడేపల్లి ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

దరఖాస్తు గడువును పొడిగించాలి

హుజూర్‌నగర్ : కళాశాలల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు గడువుతేదీని పొడిగించాలని టీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జనిగ సందీప్‌కోరారు. మంగళవారం స్థానికంగా జరిగిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. ఈనెల 30తో గడువు తేదీ ముగుస్తున్నందున ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గుర్తించి మరికొద్ది రోజులు పొడిగించాలని కోరారు. ఈ సమావేశంలో నరేష్, వినయ్‌కుమార్, ఉపేందర్, ఉద్దండు, కోటి, నరేష్, మహేష్, గోపి పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్' సమావేశాన్ని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీలక్ష్మీనర్సింహ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 30న జరిగే నియోజకవర్గ స్థాయి స్వచ్ఛ భారత్ మిషన్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ జి.శ్రీరామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బహిర్భూమి రహిత గ్రామాలుగా గుర్తింపు తెచ్చుకునేందుకు జిల్లా కలెక్టర్ స్వచ్ఛ భారత్ మిషన్ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అందులో భాగంగా నిర్వహిస్తున్న ఈ సమావేశానికి నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఉపాధి హామీ, సంఘమిత్ర, కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

మేళ్లచెరువు : మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, ఉపాదిహామీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శివకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో మరగుదొడ్లు నిర్మించుకోవడానికి ప్రజలను ప్రోత్సహించాలని కోరారు. కాగా గతంలో నిర్మించుకున్న వాటికి బిల్లులు మంజూరు చేయలేదని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి
అంశం : పశువైద్యం - మందులు
పశువైద్యాధికారి, మేళ్లచెరువు

మేళ్లచెరువు :

ప్రశ్న : పశువులకు ప్రస్తుతం వచ్చే సీజనల్ వ్యాధులు ఏమిటి ?

జవాబు : ప్రస్తుతం పశువులకు ఈగ, దోమ పోటు ఎక్కువగా ఉంది. దీంతోపాటు పశువులకు గాలికుంటు వ్యాధి, గొర్రెలకు చిటుకు వ్యాధి, కోళ్లకు కొక్కెర వ్యాధులు సీజనల్‌గా వస్తుంటాయి.

ప్రశ్న : మందులు ఎంత మేరకు అందుబాటులో ఉన్నాయి?

జవాబు : కోళ్లకు వచ్చే కొక్కెర వ్యాధికి మందు అందుబాటులో లేదు. గాలికుంటు, చిటుకు వ్యాధులకు 50 శాతం మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. పశువుల సంఖ్యకు సరిపడా మందులు రావాల్సి ఉంది.

ప్రశ్న : ఇతర వ్యాధులకు మందులు ఉన్నాయా?

జవాబు : పశువులకు వాతంపోడి, నొప్పులు, జ్వరం మందులు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న : అందుబాటులో ఉన్న పశుగ్రాసాలు ఏవి?

జవాబు : ప్రస్తుతం గడ్డి జొన్నలు ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం నుంచి అందలేదు.

ప్రశ్న : పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారా?

జవాబు : సీజనల్‌గా పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం.



చిలుకూరు : బేతవోలు నుంచి పోలేనిగూడెం వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డుకు మధ్యలో గుంత పడింది. దీంతో ఆ రోడ్డులో ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫొటో పంపినవారు : మండవ గురున్నాథం, పోలేనిగూడెం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

కూలీలకు.. బ(భ)యోమెట్రిక్ శాపం

- వేలిముద్రలు పడక అందని కూలి
- నామినీ విధానమూ రద్దు
- డబ్బుల కోసం ఏడాదిగా పడిగాపులు
- ఇబ్బందులు పడుతున్న కూలీలు
- పట్టించుకోని అధికారులు



చిలుకూరు :

రెక్కలను ముక్కలు చేసుకొని రోజంతా కష్టపడ్డ కూలీలకు వారి కష్టార్జితం చేతికందడం లేదు. రెక్కాడితే కాని డొక్కాడని కష్టజీవులకు నెలంతా కష్టపడ్డా ఐదువేళ్లు నోట్లోకి వెళ్లని పరిస్థితి. ఉపాధిహామీ పథకంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానం వారి పాలిటశాపమైంది.

ఉపాధిహామీ పథకం పని చేసే కూలీలకు వారి కూలి డబ్బులు పోస్టాఫీస్ అకౌంట్‌లో జమ అవుతాయి. వీటిని డ్రా చేయాలంటే ఖాతాదారులు బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలు వేసి తీసుకోవాల్సి ఉంటుంది. వేలిముద్రలు సక్రమంగా ఉన్న కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేవు. కాని వేలిముద్రలు సక్రమంగా లేని వారు బయోమెట్రిక్ ద్వారా డబ్బులను తీసుకొనే పరిస్థితి లేదు. ముద్రలు పడితేనే పోస్టాఫీసు వారు డబ్బులు ఇస్తారు. దీంతో వేలిముద్రలు పడకపోవడంతో లబ్ధిదారులు పని చేసి కూడ డబ్బులు తీసుకోలేని పరిస్థితి నెలకొంది.

నామినీ విధానం ఎత్తివేత

గతంలో ఇలాంటి ఇబ్బందులున్న వారికి నామినీగా వేరే వ్యక్తిని ఏర్పాటు చేసి వారి ద్వారా డబ్బులు తీసుకొనే విధంగా ఉండేది. కాని ఏడాది క్రితం ఉపాధి హామీ పథకంలో నామినీ విధానాన్ని ప్రభుత్వం ఎత్తివేయడంతో సమస్య వచ్చింది. మండల వ్యాప్తంగా వేలిముద్రలు పడని కూలీలు 124 మంది వరకు ఉన్నారు. అలాగే డెత్ కేసులు 36 వరకు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నామినీ విధానాన్ని అమలు చేసి తమ కూలి డబ్బులు వచ్చేలా చూడాలని కూలీలు కోరుతున్నారు.

సంవత్సరం నుంచి తిరుగుతున్నా..



నేను తాపిమేస్త్రీని. సిమెంట్ పనులు చేస్తుండడంతో నా చేతి వేలిముద్రలు అరిగిపోయి బయోమెట్రిక్‌లో తీసుకోవడం లేదు. దీంతో కూలి డబ్బులు రావడం లేదు. అధికారుల చుట్టు సంవత్సరం నుంచి తిరుగుతున్నా. అయినా ఎవరు పట్టించుకోవడం లేదు.

-సైదా, కూలీ, చిలుకూరు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా..



వేలిముద్రలు పడని కూలీలు డబ్బులు తీసుకోవాలంటే సాధ్యం కాదు. నామిని విధానం ఎత్తివేయడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నా మాట వాస్తవమే. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. వారి నుంచి ఆదేశాలు రాగానే సమస్యను పరిష్కారిస్తాం.

-ఇసాక్ హుస్సేన్, ఎంపీడీఓ, ఉపాధిహామీ పీఓ

న్యూస్ బాక్స్

క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

కోదాడ : ప్రతి ఒక్కరూ క్రీడలకు ప్రాధాన్యతను ఇవ్వాలని కోదాడలోని ఈవీరెడ్డి కళాశాల చైర్మన్ ఎస్ఎస్ రావు అన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. షటిల్‌లో పతకాలను సాధిస్తున్న సింధును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా కళాశాలలో తెలుగుబాషా దినోత్సవాన్ని కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్లు, చిలక రమేష్, కొండల్‌రావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీదేవి

కోదాడఅర్బన్ : బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు కోదాడ, అనంతగిరి మండలాలోని అన్ని ప్రభుత్వ విభా గాల అధికారులు చర్యలు తీసుకోవాలని కోదాడ తహసీల్దార్ వి.శ్రీదేవి కోరారు. చీరల పంపిణీ కార్యక్రమంపై మంగళవారం కోదాడ రెవెన్యూ అతిథిగృహంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కోదాడ పట్టణంతో పాటు కోదాడ, అనంతగిరి మండలాల్లోని 18సంవత్సాలు నిండి, ఆహార భద్రత కార్డులను కలిగిన మహిళలకు ఈ చీరలను పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో కోదాడ ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ సాంబిరెడ్డి, వ్యవసాయ అధికారి జ్ఞానేశ్వరిదేవి, అనంతగిరి డిప్యూటీ తహసీల్దార్ జవహర్, పలువురు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



డీఐఈఓను సన్మానిస్తున్న అధ్యాపకులు

కోదాడ : తెలుగు భాషాను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఇంటర్ బోర్డు అధికారి రుద్రంగి రవి అన్నారు. మంగళవారం కోదాడలోని కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన తెలుగుభాషా దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాతృభాషా బోధనతోనే పలు దేశాలు అద్భుతాలు సాధించాయన్నారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల అద్యా పకులు ఘనంగా సన్మానించారు. కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈవీరెడ్డి కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ఎస్ఎస్‌రావు గిడుగు సేవలు మరువలేనివన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ

కోదాడ : చదువుతోపాటు విద్యార్థులు, యువకులు క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని డీఎస్పీ రమణారెడ్డి కోరారు. మంగళవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామారావు, వైద్యులు సుబ్బారావు, రామారావు, ఎంఎస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, పట్టణ ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, కర్ల సుందర్‌రావు, తిరపతయ్య, పీడీ విశ్వజ్ఞచారి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సీపీఎస్‌ను రద్దు చేయాలి



చిలుకూరు : సీపీఎస్ విదానాన్ని రద్దు చేయాలి. ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. సీపీఎస్‌కు వ్యతిరేకంగా వచ్చే నెల ఒకటిన చేపట్టిన సామూహిక సెలవు కార్యక్రమం చేపట్టాం. ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. లేకపోతే ఇదే విధనంగా ఆందోళనలు చేస్తాం.

-మండవ ఉపేందర్, టీచర్, చిలుకూరు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



అర్జున్‌రెడ్డి : శ్రీనివాస
ఫిదా : రంగా
జయ జానకినాయక : శకుంతల
వీఐపీ–2 : వెంకటేశ్వర
వివేకం : సాయికృష్ణ
ఆనందోబ్రహ్మ : కృష్ణప్రియ

కుక్కల దాడిలో గొర్రెల మృతి

మునగాల : బరాఖత్‌గూడెంలో సోమవారం తెల్లవారు జామున వీధికుక్కల దాడిలో పదిగొర్రెలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన చల్లా నాగయ్య, వట్టె నాగయ్యలకు ఇటీవల ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేశారు. వీటిని పోలేనిగూడెం రోడ్డులో ఉన్న ఓ షెడ్డులో రాత్రి వేళ ఉంచి కాపలా ఉన్నారు. సోమవారం నాలుగు వీధికుక్కలు గొర్రెల మంద మీదపడి గాయపర్చాయి. తీవ్రంగా గాయపడిన పది గొర్రెలు మృతి చెందాయి. మరికొన్నింటికి స్వల్ప గాయాలయ్యాయి. మూడు గొర్రెలను వీధికుక్కలు కిలోమీటరు దూరం ఈడ్చుకెళ్లి తిన్న ఆనవాళ్లు ఉన్నాయి. వీటి విలువ రూ.60వేల పైచిలుకు ఉంటుందని గొర్రెల యజమానులు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోదాడఅర్బన్ : పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని ఓ ఇంట్లో 9 మంది పేకాట ఆడుతుండగా దాడి చేసి అరెస్ట్ చేసినట్టు పట్టణ సీఐ రజితారెడ్డి తెలిపారు. వీరివద్ద నుంచి 9సెల్‌ఫోన్లు, రూ.9,680 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి వారిని కోర్టులో హాజరుపరిచినట్లు ఆమె వెల్లడించారు.

కనకయ్య అంత్యక్రియలు పూర్తి

చిలుకూరు : బేతవోలుకు చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు పెండ్యాల కనకయ్య (60) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, వైస్ ఎంపీపీ వట్టికూటి చంద్రకళ నాగయ్య, సర్పంచ్ తాళ్లూరి పద్మా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి , వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

చిలుకూరు : ప్రతి ఇంట్లో తప్పని సరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు సూచించారు. మంగళవారం బేతవోలులో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

కోదాడ : సీపీఎస్‌ను రద్దు చేస్తు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఉద్యోగులు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాత పెన్షన్‌ను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుతాలు విఫలమయ్యాయని ఆరోపించారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు 30న తహసీల్దార్ కార్యాలయం నుంచి బైక్‌ర్యాలీ, ఆగస్టు 1న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, టీఎన్‌జీఓ రాష్ట్ర సభ్యులు నర్సయ్య, వి.కృష్ణమూర్తి, జానకిరాంరెడ్డి, పట్టాభిరెడ్డి, హమీద్, ముత్యాలరావు, మౌలానా పాల్గొన్నారు.



మునగాల : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మునగాల : మునగాల తహసీల్దార్ కార్యాలయంలో టీఎన్‌జీఓ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చిత్తలూరి నర్సయ్య మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.భద్రయ్య, మునగాల యూనిట్ అధ్యక్షుడు పి.ముత్యాలరావు, కార్యదర్శి అజయ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పలయ్య పాల్గొన్నారు.

కలకోవలో ఇరువర్గాల ఘర్షణ

మునగాల : మండలంలో సమస్యాత్మక గ్రామమైన కలకోవలో మంగళవారం ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. ఇటీవల ప్రస్తుత సర్పంచ్, మాజీ సర్పంచ్ వర్గాల మధ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించిన స్థలదాత విషయంలో వివాదం కొనసాగుతోంది. ఇదిలా ఉండగా మంగళవారం గ్రామానికి ట్రైనీ కలెక్టర్ తనిఖీకి వస్తున్నట్లు తెలుసుకున్న ఇరువర్గాలు తమ వాదనను వినిపించేందుకు గ్రామపంచాయతీ కార్యాలయానికి తమ బలగాలతో చేరుకున్నారు. ఈ క్రమంలో ట్రైనీ కలెక్టర్ ఎదుటే ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో సమాచారం అందుకున్న మునగాల ఎస్‌ఐ నగేష్ హుటాహుటీన అదనపు బలగాలతో గ్రామానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

దళిత సర్పంచ్‌నైన తనపై తనిఖీకి వచ్చిన అధికారి ముందే దాడికి పాల్పడ్డారని సర్పంచ్ చిర్రా శ్రీనివాస్ ఆరోపించారు. తనపై మాజీ సర్పంచ్, సీపీఎం నాయకుడు బుర్రి శ్రీరాములు తన పది మంది అనుచరులతో గ్రామపంచాయతీ కార్యాలయంలో దాడికి పాల్పడడమే కాక కులం పేరుతో దూషించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీఆర్‌ఎస్ నాయకులు స్టేషన్ ఎదుట కొద్దిసేపు ఆందోళన చేపట్టారు. బుర్రి శ్రీరాములుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బుర్రి శ్రీరాములు, ఆయన అనుచరులతో తనకు ప్రాణహాని ఉందని శ్రీనివాస్ స్థానిక ఎస్‌ఐ నగేష్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ కలకోవలో జరిగిన విషయమై పూర్తిస్థాయిలో విచారించి పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో కేసు దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల నాయకలు వి.లింగారెడ్డి, కందిబండ సత్యనారాయణ, మండవ వెంకన్న తదితరులున్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

కోదాడ : సాక్షర భారత్ కోఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కోఆర్డినేటర్లు మంగవారం ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గత ఏడు సంవత్సరాలుగా గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుతు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. పనికి తగిన వేతనం రావడం లేదని, వచ్చే జీతం కూడ ప్రతి నెల రావడంలేదని వాపోయారు. తమ వేతనాలు పెంచి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, లక్ష్మి, రేణుక, బాలకృష్ణ, దుర్గయ్య, లచ్చిరాం, రాధామణి, కనకమ్మ, సునీత, రాజు, సుకన్య, ఉషా, శ్రావణి, ఉపేంద్రమ్మ, శైలజ, వెంకటరమణ పాల్గొన్నారు.

మోతె : పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సాక్షరభారత్ రాష్ట్ర అధ్యక్షుడు మిడ్తనపల్లి సురేష్(వెంకన్న)అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సాక్షరభారత్ రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమ్మెకు మండల ఉపాధిహామీ సిబ్బంది సంఘీభావం తెలిపింది. ఈ కార్యక్రమంలో మండల ,గ్రామ సాక్షరభారత్ కోఆర్డినేటర్లు, ఉపాధిహామీ ఏపీఓ శానియా, ఈసీ ఉపేందర్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



మోతె : సమ్మె చేస్తున్న గ్రామ కోఆర్డినేటర్లు

మంచినీటి పథకం ప్రారంభం

కోదాడ : పట్టణ పరిధిలోని 14వ వార్డులో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కోదాడ మున్సిపల్ చైర్మన్ వంటిపులి అనిత చెప్పారు. మంగళవారం 14వ వార్డులో రూ.2లక్షల మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేసిన మినీ మంచినీటి పథకాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్స్ ఎస్‌కె.నయీం, బాగ్దాద్, డీఈ లక్ష్మణ్, ఏఈ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.



నల్లాను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

Zone Guide

పేరెంట్స్ కమిటీ ఎన్నిక

కోదాడ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్‌ను మండల కమిటీని మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలు వై.నాగమణి సమక్షంలో కోదాడ మండల అధ్యక్షుడిగా యలమర్తి కొండలు, ప్రధాన కార్యదర్శిగా గండమళ్ల అరుణ, కోశాధికారిగా ఎం.నాగేశ్వరావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకన్న, కోశాధికారి ఎం.సుజాత, గోపమ్మ, భిక్షం ఉన్నారు.

ఎమ్మార్ టీకాను విధిగా వేయించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.నిరంజన్



మాట్లాడుతున్న నిరంజన్

మునగాల : చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించేందుకు విధిగా మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను విధిగా వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.ఎండీ నిరంజన్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవిష్యత్‌లో చిన్నారులు మానసిక వికలాంగులు కాకుండా ఉండేందుకు ఈ వ్యాక్సిన్ సహకరిస్తుందన్నారు. కోదాడ నియోజక వర్గ వ్యాప్తంగా 99వేల మందికి ఈ వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 70,500మందికి వేసినట్లు నిరంజన్ తెలిపారు. ఆయనతోపాటు కోదాడ హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూధన్‌రెడ్డి, ఎంఈఓ వి.రామారావు ఉన్నారు.

స్టడీ అవర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : జనరల్ స్టడీ అవర్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.జానకి రాములు మంగళవారం కోరారు.

'బహిరంగ చర్చకు టీఆర్‌ఎస్ సిద్ధం'

మునగాల : మండలంలో టీఆర్‌ఎస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతుందని సీపీఎం చేస్తున్న ఆరోపణలలో ఏమాత్రం నిజం లేదని, ఈ విషయమై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వి.లింగారెడ్డి సవాల్ విసిరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో అరాచకవాదులు, అవినీతి పరులు ఎవరో ప్రజలకు తెలుసునని, ఈ విషయం కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా తమ పార్టీపై సీపీఎం నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కందిబండ సత్యనారాయణ , మాజీ ఎంపీపీ చెవుల లక్ష్మయ్య, టీఆర్‌ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, దొంగరి నాగేశ్వరరావు, అంజిరెడ్డి, సుందర్‌రావు, శంకర్, కోటేష్, గొల్లపూడి శ్రీనివాస్ టీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు రాయి రవి, రాచకొండ యుగంధర్‌గౌడ్ ఉన్నారు.

వివాదంతో ఆగిన లబ్ధిదారుల ఎంపిక

చిలుకూరు : చిలుకూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలో టీఆర్‌ఎస్ , సీపీఐ నాయకులు మధ్య వివాదం జరిగి గ్రామ సభ వాయిదా పడింది. గ్రామానికి ఎస్సీ కార్పొరేషన్ లోన్లు 5 యూనిట్లు మంజూరయ్యాయి. వీటికి లబ్ధిదారులు ఎంపిక చేయడానికి గ్రామ సభను ఏర్పాటు చేశారు. సభ ప్రారంభం కాగానే ఇరు పార్టీల నాయకులు తమ పార్టీకి చెందిన వారికే ఎక్కువగా ఇవ్వాలని పోటీ పడ్డారు. అధికార పార్టీ వారిని కాదని ఏలా ఇస్తారని టీఆర్‌ఎస్ నాయకులు.., గ్రామంలో సర్పంచ్ సీపీఐ వారు ఉన్నందున తమ పార్టీ నాయకులకు కావాలని సీపీఐ వారు పట్టుబట్టారు. దీంతో ఒకరికి ఒకరు వాదనలు వేసుకున్నారు. దీంతో సభను వాయిదా వేశారు.





తిరుమలగిరి : మద్దిరాల మండలం ముకుందాపురంలో వీధులన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి. కొద్దిపాటి వర్షానికే వీధుల్లో నీరు నిలుస్తోంది. అధికారులు స్పందించి వీధుల్లో మట్టి పోయించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

సీతారాంపురంలో నీటికి కటకట

- ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోయి పనిచేయని మంచినీటి పథకాలు
- 15రోజులుగా నీటి కోసం గ్రామస్తుల ఇక్కట్లు
- ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతి



వ్యవసాయ బోరు వద్ద నీటి కోసం పాట్లు



వ్యవసాయ బోర్ల నుంచి నీటిని మోసుకెళ్తున్న గ్రామస్తులు

అర్వపల్లి : మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆవాసం సీతారాంపురం గ్రామంలో నీటికి కటకట ఏర్పడింది. ఈ గ్రామంలో మూడు రక్షిత మంచినీటి పథకాలు ఉండగా ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో బోర్లు పనిచయడం లేదు. ఈ మూడు బోర్లకు గ్రామంలోని 100కేవీ వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా అవుతోంది. అయితే ఈ ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోవడంతో మూడు బోర్లు పనిచేయని పరిస్థితి నెలకొంది. ఒకటి కాదు రెండు కాదు 15రోజుల పైనుంచి నీటి సమస్య మొదలైంది. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ కావడంతో రైతులు మరమ్మతు చేయించుకొని రావాల్సి ఉంటుంది. కానీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతుకు తీసుకెళ్లకపోవడంతో గ్రామంలో నీటి సమస్య తీవ్రమైంది.

వ్యవసాయ బోర్లే గతి..

గ్రామంలోని మూడు రక్షిత మంచినీటి పథకాల బోర్లు పనిచేయక పోవడంతో గ్రామస్తులకు వ్యవసాయ బోర్లే దిక్కయ్యాయి. అన్ని గ్రామాల్లో మాదిరిగానే తమ గ్రామంలో కూడా మూడు బోర్లకు 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి సమస్యలు రాకుండా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యవసాయ బోరు నుంచి తెస్తున్నాం



15రోజుల నుంచి గ్రామంలో నీళ్లు లేవు. వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి మోసుకొస్తున్నాం. అధికారులకు విషయాన్ని తెలియజేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. నీళ్లు లేక కాలేజీకి వెళ్లలేకపోతున్నాను.

- బందెల లక్ష్మీభవాని, విద్యార్థిని, సీతారాంపురం

న్యూస్ బాక్స్

ఫణిగిరికి పోస్టాఫీస్ తీసుకురావాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పరిరక్షణ కమిటీ సభ్యులు

నాగారం : నాగారం తరలించిన సబ్‌పోస్టాఫీస్‌ను తిరిగి ఫణిగిరి గ్రామానికి తీసుకరావాలని విద్యార్థి ఆదర్శ యూత్ సభ్యుడు జంపాల రాజేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో గ్రామపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహారదీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామంలో ఇంటర్‌నెట్ సౌకర్యం లేదనే సాకుతో సబ్ పోస్టాఫీస్‌నే తరలించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు ఓరుగంటి నరేష్, జంపాల హరిబాబు, రాము, రమేష్, వెంకన్న, గ్రామపరిరక్షణ సమితీ సభ్యులు ఎర్ర రాంబాబు, బాలరాజు, శ్రవణ్‌కుమార్, యాకూబ్, బాషా పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



మాట్లాడుతున్న క్లస్టర్ ఏపీఎం మల్లేష్

నూతనకల్ : సమభావన సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని క్లస్టర్ ఏపీఎం మల్లేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమభావన సంఘాల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామాల్లో 34 సంఘబంధాలు, 1168 సమభావన సంఘాలు పనిచేస్తున్నాయని అన్నారు. 2016–17 ఆర్థిక సంవత్సరానికి గాను సమభావన సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.6కోట్లు, స్రీనిధి పథకం ద్వారా రూ.2కోట్లను రుణాలుగా అందించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం ఎం. కర్ణాకర్, డీఎంజీ తొట్ల మల్లేష్, సీసీలు బాణాల నాగార్జున్‌రెడ్డి, ముత్తయ్య, సరస్వతి, రమేష్ పాల్గొన్నారు.

నాగారాన్ని మోడల్ చేసేందుకు కృషి



మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నాగారం : దేశంలోనే నాగారం మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దడానికి జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ కృషి చేస్తోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎన్ఐఆర్‌డీ పీఆర్ డైరెక్టర్ జనరల్ డబ్ల్యూ.ఆర్.రెడ్డిలు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీబంగ్లాలో నిర్వహించిన సమగ్ర గ్రామీణాభివృద్ధి చర్చావేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మూడు సంవత్సరాల్లో మండల రూపురేఖలు మార్చి దేశంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. సమగ్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆదర్శమండలంగా తీర్చిదిద్దేందుకు నాగారం మండలాన్ని ఎంపికచేసినినట్లు తెలిపారు. మొదటగా జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్ మండలంలో ఉన్న వ్యవసాయ, ఆర్థిక, విద్య, వైద్య, తాగు, సాగునీరు, జీవనోపాధి స్థితిగతులను సభదృష్టికి తీసుకొచ్చారు. మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించి యువతకు వృత్తినైపుణ్య, రైతులకు వ్యవసారంగంపై శిక్షణ ఇచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఎన్ఐఆర్‌డీ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. నాగారంలో ఉన్న పీహెచ్‌సీని ఈ పీహెచ్‌గా మార్చి ప్రజలకు కార్పొరేట్‌స్థాయి వైద్యసేవలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రముఖ బౌద్ధక్షేత్రమైన ఫణిగిరి అభివృద్ధికి రూ.1.70కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఫణిగిరి బౌద్ధక్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త గంట గోపాల్‌రెడ్డి, డాక్టర్ శివరాం, జేసీ సంజీవరెడ్డి, ట్రైనీ కలెక్టర్ ఉదయ్‌కుమార్, డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాశం విజయయాదవరెడ్డి, ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, జెడ్పీటీసీలు సంద అమల, పేరాల పూలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, సర్పంచ్ సావిత్రి, ఎంపీటీలు రేణుక, మంగమ్మ, ఆయాశాఖల జిల్లా అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కమిటీల ఏర్పాటు బూటకం



మాట్లాడుతున్న లింగిడి వెంకటేశ్వర్లు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయడం బూటకపు చర్యని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కన్వీనర్ లింగిడి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుతో ప్రభుత్వ యంత్రాంగం నిర్వీర్యమై రెవెన్యూ సిబ్బంది ఉత్సవ విగ్రహంగా మారుతుందని అన్నారు. గ్రామాల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు ఏర్పడుతాయని అన్నారు. నిజమైన రైతులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారపార్టీ కార్యకర్తలే రైతు సమన్వయ కమిటీల్లో ఉంటారని ఆరోపించారు. రైతు సమగ్రసర్వేను అధికారులే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు తన్నీరు వెంకన్న, మాకాంళి సోమయ్య, నర్సింగ సోమయ్య, లింగారెడ్డి, మల్సూర్, అవిలయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సీసీ రోడ్డు వేయాలి



తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని మూడవ వార్డులో కొద్దిపాటి వర్షానికే వీధులన్నీ బురదమయమవుతున్నాయి. వీధుల వెంట నడవలేని పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీ వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలి.

- చిర్రబోయిన ప్రవీణ్, తిరుమలగిరి

రుణాలు మంజూరు చేయాలి



తిరుమలగిరి : స్వయం ఉపాధి కోసం రెండేళ్ల క్రితం ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు మంజూరు కాలేదు. ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను మంజూరు చేస్తుందని చెప్పడంతో మరలా దరఖాస్తు చేసుకుంటున్నాను. అధికారులు నిరుద్యోగ యువతకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలి.

- మహేష్, జేత్యాతండా

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెంకటేశ్వర : వివేకం
రామకృష్ణ : ఫిదా

సీపీఎస్ విధానం రద్దు చేయాలి


నూతనకల్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ నాయకులు

తుంగతుర్తి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్టీఓ డివిజన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎస్టీఓ ఎదుట నిరసన తెలిపి, పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ ప్రధాన కార్యదర్శి పూసపల్లి దశరథ, రామకృష్ణ, యాకస్వామి, మనోహర్, రాజేశ్, కృష్ణవేణి, భుజంగం తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నూరు నాగన్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోలుమల్ల ప్రభుత్వ పాఠశాలలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు గన్నా రాజీవ్, ఉపేందర్ యోగీశ్వర్, యాదగిరి, శ్యాంసుందర్, పి.వెంకటేశ్వర్లు, వెంకన్న, మురళి, మధుకుమార్, అరిఫాబేగం, వెంకటేశ్వర్లు, బుచ్చి మల్లు, పాష పాల్గొన్నారు.

నూతనకల్ : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవు దినాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు జిలకర చంద్రమౌళి, బత్తుల లింగమూర్తి, మన్నూరి నాగన్న, ఏలె శ్రీనయ్య, మహేందర్, పల్లా సుదర్శన్‌రెడ్డి, యాదగిరి, ఉపేందర్, మధుకుమార్, రాజీవ్, నాగయ్య, మహేష్, విజయ్‌కుమార్‌రెడ్డి, భిక్షం, ప్రవీణ్, రామచంద్రయ్య, ఎండీ అజీమ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని కోరుతూ పర్సాయపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు మంగళవారం హెచ్ఎం అంజయ్యకు సెలవు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. ప్రతాప్‌కుమార్, వీరస్వామి, సంధ్యారాణి, సీహెచ్. రవి, జానకిరాములు పాల్గొన్నారు.

పాత విధానం అమలు చేయాలి

అర్వపల్లి : ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టదాయకంగా ఉన్న సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధరావత్ వస్రాంనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు మోతీలాల్‌నాయక్, మండల అధ్యక్షుడు నారాయణ, లాలు, భిక్షం, రాములునాయక్, రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మంత్రి, ఎమ్మెల్యేలకు ఘనస్వాగతం

అర్వపల్లి : అర్వపల్లికి మంగళవారం వచ్చిన రాష్ట్రమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లకు టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, మార్కెట్ చైర్‌పర్సన్ పాశం విజయయాదవరెడ్డి, సర్పంచ్‌లు పున్న ప్రమీల, వల్లపు గంగయ్య, జేడీ వీరస్వామి, పద్మ, బండెల అర్వపల్లి, బైరబోయిన రామలింగయ్య, గుండగాని సోమేష్, తిరుమల్‌రావు, ఎల్. జగన్నాథం, బొడ్డు రామలింగయ్య, మాదగాని మహేష్ ఉన్నారు.

రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి

అర్వపల్లి : గోపాలమిత్రలు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్‌రావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన గోపాలమిత్రల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పాడి పశువుల బీమా పథకంపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పాడి పశువులన్నింటికీ బీమా చేయించాలన్నారు. సమావేశంలో డాక్టర్ బత్తుల రవి, గోపాలమిత్రల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గోపాలమిత్రలు ఎ. లింగయ్య, కుంభం సురేందర్, ఎస్. అర్జున్, లింగమల్లు, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమితుల ఏర్పాటు హర్షణీయం

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు కృషి చేయడం హర్షణీయమని టీఎంపీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లేపాక రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు సమన్వయ సమితుల ఏర్పాటుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మల్లేపాక లక్ష్మయ్య, బోయిని లింగయ్య, కుంటపల్లి సుధాకర్, నరాల నాగయ్య, ముత్తయ్య, లింగయ్య పాల్గొన్నారు.

టీకా వేయించాలి


ఎంఆర్ టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

నాగారం : 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ తట్టు, రుబెల్లా టీకాలను వేయించాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సూరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పసునూర్, పస్తాల, శాంతినగర్, లక్ష్మాపురం గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనగందుల రేణుక శ్రీనివాస్, హెచ్ఎం కిరణ్, హెచ్ఈఓ నర్సయ్య, వైద్య సిబ్బంది జానకమ్మ, స్వాతి, భారతి, రజిత, స్వప్న, సుజాత పాల్గొన్నారు.

నూతనకల్ : చిన్నారులకు వ్యాపించే వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం అందిస్తున్న టీకాలను వేయించుకొని రోగాలను రూపుమాపాలని ఎస్ఎంఓ డాక్టర్ సంతోష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు ఎర్రపహాడ్ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మీజిల్స్, రుబెల్లా టీకాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శిల్పారెడ్డి, సీహెచ్ఓ శరణ్‌నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఉపేందర్, శ్రీనివాస్, వైద్య సిబ్బంది ప్రవీణ్‌రెడ్డి, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

తుంగతుర్తి : కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలను పెంచాలని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు షేక్. నసీమా అన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో వేతనాలను పెంచాలని నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వేతనం రూ.14వేలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పద్మ, శోభ, సునీత, రేణుక, వసంత, మాదవి, మహబూబి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

Zone Guide

మండల కమిటీ ఎన్నిక


డి. యల్లయ్య


డి. మహేష్

అర్వపల్లి : టీఎస్ పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దండుగుల యల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంగర మహేష్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఆర్. ప్రతాప్‌కుమార్, కార్యదర్శిగా సీహెచ్. నాగరాజు, మహిళా ఉపాధ్యక్షురాలిగా సుగుణ, మహిళాకార్యదర్శిగా శైలజ, కాంప్లెక్స్ ప్రతినిధులుగా ఎం. రాము, ఎస్. శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా బి. కోటయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు వి. రవీందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, సీహెచ్. ధర్మయ్య, కృపాకర్‌రెడ్డి, శ్రీను, రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

తిరుమలగిరి : అనంతారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ శంకుస్థాపనకు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరవుతారని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ముత్తయ్యకు నివాళి


నివాళులర్పిస్తున్న మందుల సామేల్

మద్దిరాల : కుక్కడం లో గుండెపోటుతో మృతిచెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బింగి ముత్తయ్య మృతదేహానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మణ్, కోడి శ్రీనివాస్, ఆకుల ఉప్పలయ్య, ఆరునూర్ల వీరస్వామి, ఎంపీటీసీ బర్పటి వెంకన్న, పులుగుజ్జ యాకయ్య, పసుపులేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



నవకాంత్
అంశం : అభివృద్ధి పనులు
పంచాయతీరాజ్, ఏఈ



మద్దిరాల :

ప్రశ్న : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 80శాతం సీసీరోడ్లు పూర్తి చేశారా?

జవాబు : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 100 శాతం సీసీరోడ్లను పూర్తి చేశాం.

ప్రశ్న : ఈ మధ్యకాలంలో పోసిన సీసీ రోడ్లకు బిల్లులు అందాయా?

జవాబు : ఇప్పటి వరకు దాదాపు 80శాతం బిల్లులను అందజేశాం. ఇంకా 20శాతం బిల్లులు రావాల్సి ఉంది. అవి కూడా త్వరలోనే వస్తాయి.

ప్రశ్న : అంగన్‌వాడీ భవనాలను నూతనంగా ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు? ఎన్ని పూర్తి చేశారు? ఎన్ని అసంపూర్తిగా ఉన్నాయి?

జవాబు : మండలంలో నూతనంగా 7 అంగన్ వాడీ భవనాలను ఏర్పాటు చేస్తున్నాం. ఆ భవనాలు ఇంకా రెండునెలల్లో పూర్తి కానున్నాయి.

ప్రశ్న : మండలంలో గతంలో కట్టిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు అందాయా?

జవాబు : ఇందిరమ్మ ఇళ్ల బిల్లులకు సంబంధించిన నివేదికను పై అధికారులకు పంపించడం జరిగింది. ప్రభుత్వం ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడు అందజేస్తాం.

నాగారంలో 104 వైద్యసేవలు

నాగారం : మండల కేంద్రంలోని నాగారం బంగ్లా వద్ద మంగళవారం 104 వైద్యసేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 50 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నాగలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ సమ్మద్ అబ్దుల్, ఏఎన్ఎం కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహానికి మంత్రి పూజలు


పూజలు చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

అర్వపల్లి : మండలంలోని రామన్నగూడెం బస్‌స్టేజీ వద్ద ప్రతిష్ఠించిన మట్టి వినాయక విగ్రహానికి మంగళవారం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పూజలు చేశారు. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(హెచ్–143) జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్యయాదవ్, దావుల వీరప్రసాద్, పనస దాసు, కంచర్ల పాండు, దోరేపల్లి వెంకటయ్య, వజ్జె సైదులు పాల్గొన్నారు.